ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 06, ఏప్రిల్ 2025 16 పేజీలు







- సీఎం రాకతో మూడంచల భద్రత వలయంలో భద్రాద్రి
- భారీ సంఖ్యలో భద్రాద్రికి చేరుకుంటున్న భక్తులు
- ఇప్పటికే భద్రాద్రికి తాకిన వీఐపీల సందడి
- ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న భద్రాద్రి
- భక్తుల సేవకు సిద్ధమైన స్వచ్ఛంద సేవా సంఘాలు
- ట్రాఫిక్ నియంత్రణలో శృతితప్పుతున్న పోలీసు తీరు
- శనివారం సందడిగా ఎదుర్కోలు ఉత్సవం
- ఆహ్లాదంగా మాలికా పరివర్తనం -పులకరించిన భక్తజనం

## జగదభిరాముని కళ్యాణానికి

# సర్వం సిద్ధం





### ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం భద్రాద్రి అంగరంగవైభవంగా ముస్తాబైంది. రామాలయంలో మూలవరులకు ఏకంతంగా తిరుకళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారి సన్నిధి నుంచి మంగళవాయిద్యాలతో మిథిలా కళ్యాణ మండపంనకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు కళ్యాణ క్రతువు జరుగుతుంది. అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణంలో భాగంగా మాంగల్యధారణ జరగనుంది. సుమారు 40వేల మంది భక్తులు ప్రత్యక్షంగా కళ్యాణం వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రసాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు రాకతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా సుమారు 2వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.



2వ పేజీలో...

## నేడు భద్రాద్రికి సిఎం రేవంత్

- రామయ్య కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రసాలు సమర్పణ
- కల్యాణ మహోత్సవంలో పాల్గొననున్న రేవంత్
- సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట సీఎం భోజనం

16వ పేజీలో...



2వ పేజీలో...

# 86 మంది మావోయిస్టులు.. లొంగుబాటు

- సత్ఫలితాలనిస్తున్న ఆపరేషన్ చేయూత
- కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడండి..
- పోలీస్ అధికారులు చేసిన కృషి మరువలేనిది
- లొంగిపోయిన వారికి జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం కృషి చేస్తున్నాం
- విలేఖరుల సమావేశంలో మల్టీజోన్I ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 5-ప్రభాతవార్త: ఇన్నేళ్లు తాము చేస్తున్న పోరాటం దేనికోసం... ఎందుకోసం... దీనివల్ల తమకు వచ్చిన లాభమేంటి... అసలు మావోయిస్టు పార్టీలో



౯వ పేజీలో...

# మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

# జగధాభిరాముని కల్యాణానికి సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

రాములోరి, సీతమ్మ కళ్యాణ శుభముహూర్తం శ్రీరామనవమి సందర్భంగా మహాద్భుతఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇప్పటికే భద్రాద్రికి చేరుకున్నారు. ఆదివారం ఉదయానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే రామాలయం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. కళ్యాణం వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలకరించారు. కళ్యాణాన్ని కన్నులారా చూసి తరించే భక్తులకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా మునుపెన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో ఫాగ్‌మిస్ట్ (చల్లని మంచుపొగ)ను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. అంతేకాకుండా సెక్టార్‌లలో కూలర్‌లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా స్వామి వారి తలంబ్రాలు 200ల క్వింటాలను విక్రయించేందుకు 80 క్వింటర్లు, లడ్డూ ప్రసాదాలను 19 క్వింటర్లను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

**-ముత్యాల తలంబ్రాలు,పట్టువస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్**

రాములోరి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి చేరుకుంటారు. రాములోరి కళ్యాణ క్రతువును నిర్వహించే మిథిలాస్టేడియంలో వేదపండితుల చేతులమీదుగా ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో కేవలం 2015వ సంవత్సరంలో మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణమహోత్సవానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క పర్యాయమే రావడం కావడం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో గత కల్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. కానీ నేడు జరిగే శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవానికి భారీ భద్రత నడుమ ముఖ్యమంత్రి పట్టువస్త్రాలతో హాజరు కావడం మరొకసారి భద్రాచల అభివృద్ధికి దోహదం చేస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం అన్ని విధాలుగా నష్టపోయిన భద్రాచలంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆదుకోవాలని భద్రాద్రి వాసులు కోరుతున్నారు. ఇప్పటికే రామాలయ మాఢవీధుల అభివృద్ధికి సుమారు రూ.35కోట్ల నిధులు విడుదల చేసి రామాలయంపై రేవంత్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని మంత్రులు తెలియజేశారు. నేడు సీఎం రాక సందర్భంగా రాష్ట్రానికి చెందిన అనేకమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు అధికారులు తెలియజేశారు. భద్రాద్రికి రాజకీయ శోభ సంతరించుకుంది.

**-ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న భద్రాద్రి**

భద్రాద్రి అంటేనే ఆధ్యాత్మికతకు నిలయం. భద్రాద్రి రామాలయం నుంచి ఏ దిక్కు చూసినా శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే నామస్మరణ వినిపిస్తూనే ఉంటుంది. దీనికి తోడు తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో రామభక్తులు గత వారం రోజుల నుంచి ఇరు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి శ్రీరాముని జెండా చేతబూని కాలినడకన భద్రాద్రి చేరుకున్నారు. దీనికి తోడు వీఐపీలు, ప్రజాప్రతినిధులు ఇప్పటికే భద్రాచలం చేరుకుని రాముని సేవలో తరిస్తున్నారు. గతంలో కొన్ని ప్రాంతాల నుంచే స్వామి వారికి గోటితో వలిచిన తలంబ్రాలను తీసుకుని వచ్చి సమర్పించే వారు. కానీ నేడు అనేక ప్రాంతాల నుంచి వరిభీజం నాటిన క్షణం నుంచి మొలకెత్తి పంట చేతికి వచ్చి గోటితో వరిగింజలను తలంబ్రాలుగా మలిచే వరకు శ్రీరాముని వ్రతం బూని వేలాదిమంది భక్తులు పదుల సంఖ్యలో గ్రామ ప్రాంతాల నుంచి అత్యంత భక్తి శ్రద్ధలతో రామాలయంకు తీసుకుని వచ్చి దేవస్థానంకు సమర్పించడం జరిగింది. దీనికి తగ్గట్టుగా దేవస్థానం అధికారులు కూడా పట్టణంలోని రామాలయ ప్రధాన కూడళ్ళు అన్ని చోట్ల చలువపందిళ్ళతోను, ప్రత్యేక స్వాగత ద్వారంలతోను, విద్యుత్ దీపాలంకరణలతోను, పట్టణం మొత్తం రామనామస్మరణ ధ్వనించేలా మైకులను ఏర్పాటు చేయడం ద్వారా భద్రాచలం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**-భక్తుల సేవకు సిద్ధమైన స్వచ్ఛంద సేవా సంఘాలు**

భక్తులారా ... భద్రాద్రికి రండి ... జగత్‌రక్షకుడి కళ్యాణాన్ని తిలకించండి ... తరించండి ... మీకు అవసరమైన ఆహార పానియాల సదుపాయాలు, పానకం ప్రసాదాలు ఉచితంగా అందిస్తూ మీ సేవలో తరించడానికి మేమున్నాం అంటూ వందలాది సంఖ్యలో స్వచ్ఛంద సేవా సంఘాలు పట్టణంలోని ప్రతి గల్లీ గల్లీ నందు అవకాశం ఉన్న ప్రతి చోట సెంటర్‌లను ఏర్పాటు చేసుకుని సేవకు సిద్ధమయ్యారు. ఎక్కడ చూసినా ఉచిత భోజనాలు, ఉచిత పులిహోర, ఉచిత మజ్జిగ, పానకాల కేంద్రం ఇలా ఒకటి కాదు .. రెండు కాదు ... పదుల సంఖ్యలో సేవా కేంద్రాలు భక్తుల సేవకు ఏర్పాటు చేశారు. ఎన్ని వేల మంది భక్తులు వచ్చినా ఆధిత్యం ఇవ్వడానికి మేమున్నామంటూ స్వచ్ఛంద సేవా సంఘాలు చూపిస్తున్న ఆదరణకు భక్తుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

**-ట్రాఫిక్ నియంత్రణలో శృతితప్పుతున్న పోలీసు తీరు**

శ్రీరామనవమి సందర్భంగాను సీఎం రాక సందర్భంగాను సుమారు 2వేల మంది బలగాలతో భద్రాద్రి మూడెంచల భద్రతను ఏర్పాటు చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయానికి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే భక్తుల రద్దీని నియంత్రించడంలో చూపించాల్సిన చాకచక్యం శనివారం రాత్రి 7 గంటల నుంచే ప్రారంభించడంతో స్థానికుల నుంచి ఇప్పుడిప్పుడే భద్రాద్రికి చేరుకుంటున్న భక్తుల నుంచి ఏమిటిరా ఈ ట్రాఫిక్ కష్టాలు అని విసుగు చెందే విధంగా కనిపించింది. బ్రిడ్జి సెంటర్ నుంచి ఇరువైపులా భారీ స్థాయిలో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో భక్తులు, ఇటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. అసలు ఇంత ట్రాఫిక్ అయ్యిందని పరిశీలిస్తే బ్రిడ్జి సెంటర్ ఆర్జి వద్ద ఏర్పాటు చేసిన భారీకెడ్ల ద్వారా వాహన అనుమతి నిలిచివేయడంతో భద్రాద్రికి చేరుకున్న భక్తుల వాహనాలు జాతీయ రహదారిపై ఆపివేయడం జరిగింది. దీంతో రోడుకు ఇరువైపులా వచ్చే వాహనాలు మొత్తం ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉన్నతాధికారులు ఇటువంటి సున్నితమైన సంఘటనలపై దృష్టి కేంద్రీకరిస్తే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగుకుండా నవమి వేడుకలు సజావుగా జరుగుతాయని రామభక్తులు సూచిస్తున్నారు. భద్రాద్రికి చేరే భక్తుల పట్ల పోలీసు అధికారులు ఆధ్యాత్మికతతో మెలగాలే తప్ప ఎవరో కొద్దిమంది శృతితప్పుతున్న కారణంగా మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని, దీనిపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించాలని రామభక్తులు కోరుతున్నారు.

**-సందడిగా ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసీతారామచంద్రస్వామి వారికి శనివారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానంలోని యాగశాలలో యాగశాలపూజ, చతుఃస్థానార్చనం శాస్త్రోక్తంగా జరపారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ క్రతవులో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకుని వచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని, మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మను ఎదురెదురుగా ఆశీనులను చేశారు. రామచంద్రుడు వైపు దేవస్థానం ఉపప్రధానార్చకులు కోటి శ్రీమన్నారాయణా చార్యులు, సీతమ్మ వైపు స్థానాచార్యులు వివరించారు. వర్ణనా కార్యక్రమం తరువాత రామయ్య, సీతమ్మల తరుపున అర్చకస్వాములు సన్నాయి, మంగళవాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలికా పరివర్తనం కార్యక్రమాన్ని ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాల ధ్వనులు అంబురాన్నంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్కపక్కన ఆశీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ద ం ప తు ల ు పట్టువస్త్రాలను సమర్పించారు. చివరగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని గరుఢవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవకు తీసుకుని వెళ్ళారు.

---

# 86 మంది మావోయిస్టులు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటే తమకు ఒరిగిందేంటి.. బడా నాయకులు తమపై హుకుం చలాయించి తమను బానిసలుగా చేసుకొని హింసలకు గురి చేస్తున్న వారికి ఆపరేషన్ చేయూతలో భాగంగా వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అవగాహన కల్పించి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇచ్చాయి... మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న 86 మంది ఏరియా కమిటీ మెంబర్లు, వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న వారు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. కాలం చెల్లిన పార్టి సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసి ముందుకు వచ్చిన వీరందరికీ పోలీసులు తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ప్రజల్లోకి వస్తే పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని మల్టీ జోన్1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రపురంలో ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం తరఫున వీరికి రావాల్సిన రివార్డు అమోంట్ కూడా అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా పోలీసులు, 81బెటాలియన్, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న “ఆపరేషన్ చేయూత“ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని, హింసాత్మక నక్సలిజం మార్గాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంట సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న (86) మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోవడం జరిగిందని చెప్పారు. వీరిలో ఏరియా కమిటీ మెంబర్లు04, పార్టీ కమిటీ మెంబర్లు ఓఎస్ ఆర్టీసీ 08, ఆర్పిసి మలేషియా 27, ఆర్టీసీ డి ఏ కె ఎం ఎస్20, ఆర్ పి సి ఎన్ ఎం 13, ఆర్ పి సి జి ఆర్ డి09 మంది మల్టీ జోన్ 1 ముందు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు




ఆకర్షితులై, పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని, కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ఈ రెండు జిల్లాల్లో వివిధ స్థాయిలలో పనిచేసిన 224 మంది మావోయిస్టులు అనగా డివిసిఎం 02, ఏరియా కమిటీ మెంబెర్స్10, పార్టీ మెంబెర్స్25, మిలిసియా మెంబెర్స్74, అర్పిసి మెంబెర్స్ 23, డీఏ కే ఎంఎస్ మెంబెర్స్ 41, సీఎన్ఎం మెంబెర్స్ 31, కొరియర్01 మరియు జిఆర్డీ17 జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ. ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, బలవంతపు వసూళ్ళే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయబ్రాంతులకు గురి చేయడమే కాకుండా, అమాయకపు ఆదివాసీ ప్రజలు నిత్య జీవనం కోసం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారి యొక్క మరణాలకు ప్రత్యక్ష కారకులవుతున్నారు. ఇటీవల కాలంలో వీరి దుశ్చర్యల వలన ఊసురు పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపూర్ గ్రామానికి చెందిన ఒక ఆదివాసీ మహిళకు కాలు పోగా, సోడిపార గ్రామానికి చెందిన మరొక ఆదివాసీ మహిళ మరణించింది. ఇలాంటి విషయాలు ఎన్నో గ్రహించి, మావోయిస్టు పార్టీ వలన ప్రజలకు ఉపయోగం లేదని, పైన తెలిపిన మావోయిస్టు సభ్యులు పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. లొంగిపోయి సాదారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు, వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లను లేదా జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడు కృషి చేస్తుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన పెద్ద నాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే, వారికి ప్రత్యేకమైన నగదు మరియు ఇతర పునరావాస సదుపాయాలు అందించడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుంది. జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు అందరూ మావోయిస్టులతో మాట్లాడి వారికి నమ్మకం వచ్చేలా విధంగా అవగాహన కల్పించారు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా వాడితో మాట్లాడి వాళ్ళని మార్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ములుగు ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ప్రొబేషనరీ అధికారి ప్రతీక్ సాయి, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ కమల్ వీర్. ఇతర అధికారులు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్ ఫండ్ కంపెనీ చీటింగ్...

- డబ్బులు ఇవ్వకుండా నరకం చూపించారు..
- పాత సంతకాలతో మాయాజాలం...
- చిట్ ఫండ్ కంపెనీ వేధింపులే నా భార్య మరణానికి కారణం...
- చిట్ ఫండ్ కంపెనీ పై చర్యలు చేపట్టాలి..
- విలేకరుల సమావేశంలో నంబూరు వెంకటనారాయణ...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**

నమ్మి చిట్‌ఫండ్ కంపెనీలో చిట్టి వేసినందుకు తనను తన కుటుంబాన్ని నట్టేట ముంచారని పాల్వంచ కి చెందిన నంబూరి వెంకటనారాయణ అన్నారు. శనివారం ఒక ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ చిట్‌ఫండ్‌లో తాను ఒక కోటి రూపాయలు చీటీ , 50 లక్షల రూపాయల చీటీ, 25 లక్షల రూపాయల చీటీ వేయగా, 50 లక్షల రూపాయల చీటీని పాడుకున్నాను అన్నారు. ఆ సమయంలో తనతో అగ్రిమెంట్ పైన సదరు చిట్ఫండ్ యాజమాన్యం సంతకాలు చేయించుకున్నారన్నారు. తాను పెద్దగా చదువుకోకపోవడంతో వారు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టానని, తనను నమ్మించి మోసం చేసి తను పాడుకోకుండానే 25 లక్షల రూపాయలు చీటీ పాడుకున్నట్లు దొంగతనంగా, మోసపూరితంగా సంతకాలు పెట్టించుకున్నారని వాపోయాడు. అంతేకాకుండా తాజుద్దీన్ అనే ఒక ప్రభుత్వ ఉద్యోగికి 25 లక్షల రూపాయల చీటీ పాడుకున్నప్పుడు తనతో పాటు మరో ఐదుగురు షూరిటీగా ఉండగా, తాజుద్దీన్ చిట్టి కట్టకపోతే మిగతా వారి దగ్గర డబ్బులు రికవరీ చేయకుండా కేవలం నా వద్దనే 10 లక్షల 75000 రికవరీ చేశారని తెలిపారు, తాజుద్దీన్ ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ, తన తోపాటు షూరిటీ పెట్టిన ఐదుగురిలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అయినప్పటికీ ప్రైవేట్ పనులు చేసుకునే నా వద్ద చీటీ డబ్బులు నుంచి మొత్తం రికవరీ చేసి నన్ను, నా కుటుంబాన్నిరోడ్డు పాలు చేశారని వాపోయాడు.మోసపోయానని గ్రహించి గత ఏడాది అక్టోబర్ నెలలో తన భార్య నంబూరి నాగమల్లేశ్వరి తో కలిసి



ఆ చిట్ఫండ్ కి వెళ్లి తమను మోసం చేయవద్దని , తమ మధ్యతరగతి వాళ్ళమని, తమకు తెలియకుండా సంతకాలు పెట్టించుకోవడం మంచి పద్ధతి కాదని,కాళ్ళ వేళ్ళ పడి బ్రతిమిలాడిన కనికరించలేదని అన్నారు, తమకు దిక్కున్న చోట చెప్పుకోమని అన్నట్లు తెలిపాడు., ఒక సామాన్యుడైన తాను ఇటువంటి రాజకీయ, ధన బలం ఉన్న వ్యక్తిని ఎదుర్కోలేక తన భార్యని పోగొట్టుకున్నానని అన్నాడు. చిట్ఫండ్ వేధింపుల వల్లనే మనస్తాపంతో తన భార్య నాగమల్లేశ్వరి అక్టోబర్ నెల 27వ తేదీన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నంబూరి వెంకటనారాయణ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ అంశంపై ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేసామని తెలిపారు. ఈ చిట్ ఫండ్ యజమాని వెనక ఒక రాజకీయ పార్టీ కి చెందిన నేతలు ఉండడంతో, వారి బలాన్ని చూసుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని తెలిపారు. తన భార్య నాగమల్లేశ్వరి చనిపోయిన రోజు సదరు చిట్ఫండ్ యజమాని తమ ఇంటికి వచ్చి మీకు అన్యాయం చేయనని మీకు రావాల్సిన డబ్బు గురించి తర్వాత మాట్లాడుకుందాం అని సర్ది చెప్పి వెళ్లిపోయాడని, మరల ఐదు నెలల తర్వాత డబ్బులు ఇవ్వాలని తనకి నోటీసులు పంపుతున్నాడని వాపోయాడు. దయవుంచి తమకు న్యాయం జరిగేలా చూడాలని, ఇలాంటి అన్యాయం మరొకరికి జరగకుండా అధికారులు సదరు చిట్ఫండ్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# గిరిజన వంటకాలు.. ఆహా ఏమి రుచి లే..

- గిరిజనుడి ఇంట్లో రేషన్ బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు...

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తెలుగు సంవత్సరా దిఉగాది పర్వదినం నుండి ప్రయోగాత్మకంగా రేషన్ షాపులలో ప్రవేశపెట్టిన సన్నబియ్యమును ఓ ఆదివాసి గిరిజన కుటుంబం ఇంట్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరై శుక్రవారం భోజనం చేయటం జరిగింది. మండల పరిధిలోని రుద్రాక్ష పెల్లి పంచాయతీ సత్యం పేట గిరిజన గ్రామంలో బండారి వెంకటేశు సుజాత లు రేషన్ షాప్ నుంచి తెచ్చిన ఈ సన్న బియ్యంతో వంటకాలు చేసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లను ఆహ్వానించి స్వయంగా గిరిజన వాసులు చేసిన వంటకాలను వడ్డించటంతోఎమ్మెల్యే దంపతులు వారితో పాటు వచ్చిన అధికారులు పార్టీ ప్రముఖులు భోజనం చేసి వంటకాలు అద్భుతంగా ఉన్నాయని ఆ గిరిజన కుటుంబాన్ని వారు అభినందించారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వములో రేషన్ బియ్యం తినటం దేవుడి రు గాని ఆ బియ్యం అటు నుంచి అటే అమ్ముకునేవారని నేడు ఇంద్రమ్మ పాలనలోఈ సన్న బియ్యం తీసుకొచ్చుకొని ఆనందంగా పేదలు వండుకొని తింటున్నారని



ఎమ్మెల్యే దంపతులన్నారు. ఈ సత్యం పేట గిరిజనులు కి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అన్ని చేసి పెడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయి వారికి హామీ ఇచ్చారు. ఈ గిరిజన కుటుంబంలో స్వయంగా వచ్చి గిరిజనులతో భోజనం చేయటం జీవితంలో మేము మర్చిపోలేని మధురానుభూతిని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఎమ్మెల్యే దంపతులు అధికారులు మా గ్రామం వచ్చి మా కుటుంబాల్లో భోజనం చేయటం పట్ల ఆ గిరిజన కుటుంబంలో ఆనందం వెల్లువిరిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు తోట సుజరాణి గాదె చెన్నారావు కమల్ భాష బత్తుల భారత్ పంచాయతీ కార్యదర్శి సురేష్ అధికారులు అనాధికారులు గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.

# దర్గాలో సీతారామ కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి..



- అక్షింతలు, పిండి వంట ఫలహారాలు, పూలు పండ్లు సమర్పణ..

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

మండలంలోని సత్యనారాయపురం అటవీ ప్రాంతంలో ఉన్న హాజరత్ నాగుల్ మీరా మోలా చాంద్ దర్గా షరీఫ్ లో నిర్వహించనున్న శ్రీ రామ నవమిని పురస్కరించుకొని స్థానిక ఆదివాసి మహిళలు (పోకల దమ్మక్క




వారసులు) వారి ప్రాచీన సంప్రదాయరీతిలో శ్రీ సీతరాముల కళ్యాణానికి గోటితో వలచిన అక్షింతలతో పాటు ఉపవాస దీక్షతో ఉండి తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలు పలహారాలు, పూలు, పండ్లతో మేళ తాలాలతో కొమ్ము నృత్యాల నడుమ కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్ళి శనివారం హజరత్ నాగుల్ మీరా మోలా చాంద్ దర్గా షరీఫ్ నందు అందచేశారు. హజరత్ నాగుల్ మీరా మోలా చాంద్ దర్గా షరీఫ్ లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంతో పాటు పట్టాభిషేకం నిర్వహించడం సంతోషకరమన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొక పరిస్థితి విషమం

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి... గ్రామస్తులు పోలీస్ కథనం ప్రకారం వివరాయిలా ఉన్నాయి.. తిప్పనపల్లిలోని సుజాత నగర్ రోడ్డు నుంచి జాతీయ రహదారిపై బుల్లెట్ వాహనంపై ఇద్దరు వ్యక్తులు రోడ్ క్రాస్ అవుతుండగా సత్తుపల్లి నుంచి ఆనందగనికి బొగ్గులోడుతో వెళ్తున్న బొగ్గు టిప్పర్ బుల్లెట్ బండిని బలంగా ఢీ కొట్టింది.. దీంతో బండి వెనుక కూర్చున్న దమ్మపేట మండలం గండిగుండ్లపల్లి గ్రామానికి చెందిన ధారబోయిన హరిబాబు (32) ఘటనా స్థలంలోని ఒకరు మృతిచెందగా బుల్లెట్ వాహనం నడుపుతున్న వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరు కి చెందిన శెట్టిపల్లి నాగేశ్వరరావు, తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని గ్రామస్తుల సహకారంతో చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చంద్రుగొండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి పంపించారు. అనంతరం జాతీయ రహదారి పై ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతుడి తండ్రి దారబోయిన వెంకటేశ్వరరావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఏఎస్ఐ పాపయ్య విచారణ చేపట్టారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పెనుబల్లి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :**



మండల పరిధి లోని వి. యం బంజర రింగ్ సెంటర్లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వెళ్లే సమయంలో వి.ఎం బంజర్ రింగ్ సెంటర్లో మలుపు తిరుగుతున్న సమయంలో ప్రమాదం జరిగి ఓ మహిళ కు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన బానోతు మారోణి (50) తలకు బలమైన గాయం కావడంతో గాయపడిన మారోణిని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న మారోణికి వైద్యులు తన సిబ్బందితో కలిసి ప్రథమ చికిత్స అందించి సిపిఆర్ చేశారు. ఆమె మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆలు పెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు అయిన భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ 05 ఏప్రిల్ 1908 వ సంవత్సరంలో బీహార్ లోని వెనుకబడిన కులంలో పేద కుటుంబంలో జన్మించారు. పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన కులంలో పుట్టిన బాపూజీగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారత పార్లమెంట్లో40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెషన్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించడానికి వెనకాడేదే లేదని పట్టుబట్టారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత గ్రామీణ, కార్మిక ఉద్యమాన్ని నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు. అటువంటి మహనీయుని మననం చేసుకొని మనమందరం మంచిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ ర్ చంద్రశేఖర్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ ఉదయభాస్కర్, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ,మరియు వివిద విభాగలకు చెందిన పర్యవెక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం సంతోషకరం

**- ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, డా.తెల్లం వెంకట్రావు**



భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మరియు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను వారు సందర్శించి మ్యూజియంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ చిత్రాలను కళాఖండాలను, పాతకాలపు మట్టి ఇండ్లు, చిన్నారులకు నిర్మాణం చేపట్టిన ఆట స్థలము బోటింగ్ పాయింట్, బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసి గిరిజనుల జీవన విధానాలు, సాంస్క ృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వారు పూజించే దేవతామూర్తులు సహజత్వాన్ని ఉట్టిపడేలా ఉన్నాయని, మ్యూజియంలోని పాతకాలపు కళాఖండాలను, గిరిజనులు ఉపయోగించే పనిముట్లను చూస్తే మా చిన్ననాటి స్మృతులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. నేటితరం యువతీ యువకులకు గిరిజన జీవన విధానాలను ఆచార వ్యవహారాలను తెలియజేసే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయడం నిజంగా గిరిజన సంస్క ృతి అంతరించిపోకుండా సజీవంగా ఉంటుందని, ఇంతటి మహత్తరమైన మ్యూజియం ఏర్పాటుకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతగా మ్యూజియమును సర్వ సుందరంగా తయారు చేసినందున వారందరికీ అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు అధికారి శాసనసభ్యులు ఇద్దరిని మ్యూజియంలోపల కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను మట్టి ఇళ్లను చూపించి వాటికి సంబంధించిన చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన పొదెం వీరయ్య



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ అర్చకులు రాజగోపాలచార్యులు ఇటీవల రోడ్ ప్రమాదం లో మరణించడం కారణంగా వారి కుటుంబసభ్యులను ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ పోదెం వీరయ్య పరామర్శించటం జరిగింది. పీవీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పివి కృష్ణారావు గారు అందజేసిన రూ.30 వేల నగదును రాజగోపాల చార్యుల వారి కుటుంబానికి వీరయ్య చేతుల మీదుగా అందించారు. జిల్లా అర్చకుల సంఘం కార్యదర్శిగా మరియు లక్ష్మీనగరం అభయ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులుగా రాజగోపాల చార్యులు ఎంతో కృషి చేసారని, అనుకోకుండా జరిగిన ప్రమాదం తనని కలచి వేసింది అని వీరయ్య అన్నారు. అర్చకుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ, ధైర్యని చెప్పారు, భవిష్యత్తులో కూడా అర్చకుల కుటుంబానికి అండగా ఉంటా అని అన్నారు. అదేవిధంగా లక్ష్మీనగరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఉప్పాడ నాగేశ్వరావు కుటుంబాన్ని పోడెం వీరయ్య పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు చేస్తామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. నాగేశ్వరరావు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ వీరామాచినేని వినీల్, ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, తెల్లం హరికృష్ణ టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ జిల్లా కన్వినర్ కనుబుద్ది దేవా పాల్గొన్నారు.

# నేడు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం

బూర్గంపహాడ్ ,ఏప్రియల్ 6,ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో ఆలయ ఆవరణ లో ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, ఆరాదన, ప్రాభోదాకి, మంగళ శాసనము, ద్వార తోరణం. ద్వజకుంభ ఆరాధనలు, మూర్తి కుంభ ఆరాదణ, అగ్ని ప్రతిష్ఠ, మూల మంత్ర, మూర్తి మంత్రహోమాలు నిర్వహించారు. పూర్ణాహుతి, ద్వజారోహణం సంతానం లేని దంపతులకు గరుడ ముద్దలు అందించారు. స్వామి వారికి మంగళ స్నానములు , అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు. సాయంత్రం 6 గం లకు విష్ణు సహస్రనామపారాయణం, అగ్నిముఖము, మూర్తి గాయత్రి హోమాలు, దేవతాహ్వానము, పూర్నహుతి, బలిహరణము, నివేదన, హారతి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. నేడు తెల్లవారుజామున ప్రత్యేక పూజ కార్యక్రమాలు ద్వార తోరణ, ధ్వజకుంభ ఆరాదనలు, మూల మంత్ర హవనాలు, ఆంతరంగీక యాగశాల అర్చన. శ్రీ సీతారాముల కళ్యాణం ఉదయం గం 10:30 ని+ లకు ప్రారంభమవుతుంది. కళ్యాణం అనంతరం మహా అన్న ప్రసాద వితరణ ఉంటుందని. సాయంత్రం మూర్తి కుంభ ఆరాదన, అర్చనలు, మూలమంత్ర హవనములు, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి, కోలాటములతో ఊరేగింపు నిర్వహిస్తారు. 7వ తేదీ ఉదయం ద్వారా తోరణం ధ్వజ కుంభ ఆరాధనలు శ్రీ లక్ష్మీ హోమము మహా పూర్ణాహుతి మూర్తి కుంభ ఉత్వాసన కుంభ ప్రోక్షణ శ్రీ చక్రస్నానం (అవబృంద స్నానం), నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్రం 4 గంటలకు ధ్వజ ఉద్వాసనం శ్రీ పుష్పయాగం ద్వాదశ ఆరాధనలు, సప్తవరణం మహాదాశీర్వచనం, పవళింపు సేవ. ఉత్సవ పరి సమాప్తి తో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొపాటి కృష్ణమూర్తి , మొండిద్దుల వెంకటేశ్వర రెడ్డి, ఎడమ కంటి పిచ్చిరెడ్డి ,పాలెం లక్ష్మిరెడ్డి, బూసి రెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పర్ణశాలలో పర్యటించిన పొదెం వీరయ్య

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య శనివారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలో పర్యటించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం అనంతరం శ్రీరామనవమి సందర్భంగా గుడి పరిశీరాలను పరిశీలించి ఆలయ అధికారులతో మరియు మండల తాసిల్దార్ ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోదేం వీరయ్య మాట్లాడుతూ... భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం విద్యుత్ అంతరాయం పార్కింగ్ ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని చలవ పందిల్లు ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించాలని అన్ని శాఖ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, ఎంపీడీవో, రామకృష్ణ, ఆలయ ఏఈవో భవాని కృష్ణ ఇంచార్జ్ అనిల్, ఆలయ అర్చకులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఇందుల బుచ్చిబాబు సుంకర శేషు, టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వినర్ కనుబుద్ది దేవా, మండల ఉపాధ్యక్షులు, మెట్టు స్వామి, తెల్లం హరికృష్ణ, మండల యూత్ అధ్యక్షులు సిద్ది ప్రవీణ్,యూత్ ఉపాధ్యక్షులు కారం నవీన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డింగి సందీప్ రెడ్డి,తెల్లం భీమరాజు పాయం తిరుపతిరావు సవలం భద్రయ్య, రఘు సాగర్, వాసం రాంకుమార్, ప్రసాద్ నరసింహారావు, మద్ది శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం టీఎన్జీవో ప్రెసిడెంట్, సెక్రెటరీ డెక్క నరసింహారావు, గగ్గురి బాలకృష్ణల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం సిద్ధించిందని అట్టివారినీ సందర్భోచితంగా మననం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడి పై ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కార్యదర్శి పసుమర్తి అపర్ణ మరియు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ భాషా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధాని గానే కాక అనేక పదవులను అలంకరించి భారతదేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు గాంధీ అంజిబాబు హరి ప్రమోద్ సత్యనారాయణ వెంకటేశ్వర్లు తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడీలకు కేటాయించాలి..

**కొత్తగూడెం, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లంబాడ సామాజికవర్గం వారు అత్యధిక జనాభా, అత్యధిక ఓటర్లు కలిగి ఉన్నారని కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడీలకు కేటాయించాలని నగరభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోనీ బస్టాండ్ సెంటర్లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో, 1జనరల్, 4ఎస్టీ రిజర్వ్ ఉన్నాయని, 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా మా సోదరులైన ఎస్టీ (కోయ) సామాజికవర్గం వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అటవీ కార్పొరేషన్ చైర్మన్ పదవి కూడా ఎస్టీ (కోయ) వర్గానికి చెందినవారికే కేటాయించారు. మార్కెట్ చైర్మన్ పదవులు 1.చర్ల, 2.భద్రాచలం, 3.దమ్మపేట, 4.బూర్గంపాడులకు కూడా మా సోదరులైన కోయ సామాజిక వర్గం వారికి కేటాయించారని, ఇది మాకు సంతోషదాయకమే అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మా మధ్య విబేధాలు సృష్టించడానికి ప్రయత్నం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు. అదే విధంగా రైతులు పండించుకున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఏ ఒక్క రైతు నష్టపోకుండా అట్టి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఉమ్మడి జిల్లాలో మార్కెట్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, ట్రేడర్స్, సిండికేట్ అయిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి, తప్పు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా తగిన చర్యలు తీసుకొని, రైతులు తాము పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్, లంబాడి సంఘాల రితిది నాయకులు బర్మావత్ హర్యా నాయక్, బానోత్ గోబ్రియా నాయక్, గుగులోత్ బాలు, ఎల్హెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్, జిల్లా నాయకులు బానోత్ వీరన్న నాయక్, కొర్రా చందు నాయక్, గుగులోత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## - దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, కాకెల్లి సైమన్, కమిటీ కన్వీనర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై చేస్తున్న దాడులను ఖండించండి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



ఆపరేషన్ కగార్ పేరిట మధ్యభారతంలో ఆదివాసి ప్రజలపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడులను బూటకపు ఎన్కౌంటర్లను ఖండించాలని కోరుతూ రాజకీయ పార్టీలు ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు ఆలోచనపరులు ముందుకు రావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని స్థానిక ఐఎఫ్టియు కార్యాలయం నందు జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ... అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై ప్రభుత్వాలు క్రూర మరణకాండను కొనసాగిస్తున్నాయని వారన్నారు. అడవిని అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు వారు కృషి చేస్తుంటే కార్పొరేట్ సంస్థల కోసం కార్పొరేట్ మనుషులకు అప్పజెప్పడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలను తీసుకొచ్చి ఆదివాసీలను హతమార్చి ఆదివాసి సంపదను ఆదివాసి హక్కులను కాల రాయడం కోసం కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే అడవిలో ఆదివాసీలను నక్సలైట్లని బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు నాయకులు వి సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రాయి జయంతి వేడుకలు

**జూలూరుపాడు, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



మాజీ ఉప ప్రధాని సమసమాజ స్థాపనకు కృషిచేసిన కృషీవలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాయి జయంతి వేడుకలను శనివారం జూలూరుపాడు లో ఘనంగా నిర్వహించారు. లేళ్ళ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించిన జగ్జీవన్ రాయి వచ్చినతస్థాయికి ఎదిగిన మహా నాయకుడు అని అన్నారు సంక్షేమ రాజ్యం కోసం విశేష కృషి చేసి కార్మికుల పక్షపాతి సంస్కరణ కర్తగా పరిపాలనదక్షితతో ఆడతావునికి విశేష సేవలు అందించిన గొప్ప మహనీయుడు జగ్జీవన్ రాయి అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు దుద్దుకూరి మధుసూదన్ రావు వేల్పుల నరసింహారావు పోతురాజు నాగరాజు మోదుగు రామకృష్ణ కొలిపాక వెంకటేశ్వర్లు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి: ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారులతో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం,సోదరభవం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని చెప్పారు.

# దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం జయంతి



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ పాల్గొని జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఆదక్షులు దొంతమాల చెన్నయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి కరిష రత్నకుమారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధనలక్ష్మీ, దార్ల లక్ష్మీ, జిల్లా నాయకులు , షామిమ్, కైసర్, దుర్గ దేవి, రవి కిరణ్ , తేజ , షఫీ, హైమత్ , బానోతు ధర్మ పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ...

**- రేషన్ దుకాణాలలో నరేంద్ర మోడీ బొమ్మ పెట్టాల్సిందే ..**

**- బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ సందర్భంగా అందులో పాత్ర కేంద్రాన్నిదే ఎక్కువగా ఉందని అందుకు ప్రధానమంత్రి మోడీ బొమ్మను ప్రజా పంపిణీ బ్యానర్లో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. నిధులు కేంద్రానివి అయితే సోకులు మాత్రం తెలంగాణ రాష్ట్రానివిగా అన్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ వాడవాడలా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండలం అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాప్ను సందర్శించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్టు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ పథకం కోసం కేంద్ర 10 వేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 10 వేల కోట్లు భారిస్తుందని బహిరంగ సభలో చెప్పడం సిగ్గుచేటని మాలోత్ గాంధీ నాయక్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలం వస్తున్న సందర్భంగా లబ్ధిదారులతో భోజన కార్యక్రమం నిర్వహించడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలకు ఇస్తానన్న 2500, వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, రైతు బంధు రైతు రుణమాఫీ ఇప్పటికి ప్రజలకు చేరలేదని అన్నారు. శ్రీరాముడి కళ్యాణ పట్టాభిషేకానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి శ్రీరాముడు మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా దీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. రావుల రాము కవిత రమాదేవి. కళ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి జగ్జీవన్ రామ్

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జివన్ రామ్ కు నివాళులర్పించిన కొత్వాపేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జివన్ రామ్ అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జివన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట కలిగిన జగ్జివన్ రామ్ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సామజిక సమానత్వం కోసం, దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జివన్ రామ్ అని అన్నారు. కుల రహిత సమాజం కోసం పాటు బడిన నిజమైన దేశ నాయకులు జగ్జివన్ రామ్ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు దండోరా శ్రీను, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై. వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాం రెడ్డి, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, దేవి లాల్, భట్టు మురళి, కందుకూరి రాము, చాంద్ పాషా, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, బాషా, డిష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్‌గా కళ్యాణం

**జూలూరుపాడు, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో ఉన్న భక్త ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్గా గ్రామానికి చెందిన కళ్యాణం వెంకట అప్పారావును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు దేవాలయ అభివృద్ధికి అప్పారావు చేసిన కృషిని గుర్తించి గ్రామస్తులు పెద్దలు అప్పారావును నియమించారు. ఆదివారం జరిగే శ్రీరామ నవమి వేడుకల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ... దేవాలయ మరింత అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు గ్రామ పెద్దలకు గ్రామస్తులకు తనని నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాములోరి కల్యాణానికి తలంబ్రాలు కలిపిన భక్తులు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



రాములోరి కల్యాణం కన్నులు పండుగగా జరిగే శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవమునకు శ్రీ రామాలయ భజన మందిరంలో సీతారామ సేవాదళ్ మహిళలందరితో శ్రీరామ నామ జపం చేసుకుంటూ కళ్యాణ తలంబ్రాలు కలిపే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో రజనీకుమారి, మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ... ఆదివారం సీతారామ స్వామి కళ్యాణాన్ని పురస్కరించుకొని దేవాలయం మొత్తం కూడా రంగురంగుల దీపాలంకరణ చేయడం జరిగింది. ఆదివారం ఉదయం ఏడు గంటలకి మూలవిరాట్లకు సీతారామ కళ్యాణ మహోత్సవం జరుగుతుంది తదుపరి 12 గంటలకు సీతారామ కళ్యాణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వచ్చిన పది, పదిహేను వేల మంది శ్రీరామ భక్తుల సమక్షమునందు జైశ్రీరామ్ అనే నివాదంతో కళ్యాణ మహోత్సవం జరుగుతుంది వచ్చిన భక్తులందరికీ కూడా తీర్థప్రసాదాలు, మంచినీరు , అన్న ప్రసాదం వాటికి ఏ లోటు లేకుండా భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని రకాలుగా ఏర్పాటు చేశాము అని తెలియజేశారు తలంబ్రాలు కలిపే కార్యక్రమంలో ఆలయ వేద పండితులు వంశీకృష్ణమాచార్యులు, సీతారామ సేవాదళ్ సభ్యులు, చలవాది రాజ్యలక్ష్మి, తాటికొండ సరోజ, బచ్చు విజయ, స్వప్న, భారతి, హరీష, నాగ శ్రీలత, దుర్గ, సౌజన్య, మాధవి, అన్నపూర్ణ, హారిక, పద్మ ఇందిరా మొదలగు వారు పాల్గొన్నారు




# కేటీపీఎస్‌లో బాబుజగ్జీవన్‌రాం జయంతి

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



పాల్వంచ కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర రావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ... బాబు జగ్జీవన్ రామ్ గారు సాధారణ దళిత కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి తన సుధీర్ఘ రాజకీయ జీవితంలో భారత ఉప ప్రధానిగా, అలాగే ఎన్నో ముఖ్యమైన శాఖల మంత్రి పదవులను నిష్కలంకంగా నిర్వహించటం జరిగినదని, అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే మనం జగ్జీవన్ రామ్‌కు ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించటం జరిగినది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావుతో పాటు ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ధర్మారావు, కృష్ణ, మోక్షవీర్, రామారావు, కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

# కేటిపిఎస్ నిర్మాణ కార్మికులను ఆర్టీజన్లుగా తీసుకోవాలి

**- నిర్మాణ కార్మిక రిలే దీక్షలకు బీఆర్ఎస్ మద్దతు**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:**



కేటీపీఎస్ ఆరో దశలో నిర్మాణ కార్మికులుగా పనిచేసిన నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించి, వారికి సంఘీభావం, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న నిర్మాణ కార్మికుల ఉద్దేశించి బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ, కిలారు నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఆరదశ కర్మాగారం నిర్మాణం కోసం నిర్మాణ కార్మికులు ఎంతో కృషి చేశారని తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పనిచేస్తే వీరిని ఏడోదశ కర్మాగారంలో ఆర్టీజన్లుగా తీసుకుంటామని హామీ ఇచ్చి తీసుకోకపోవడం విచారకరమని అన్నారు తక్షణమే టీజీ జెన్కో యాజమాన్యం స్పందించి వెంటనే నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కిలారి నాగేశ్వరరావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు పూసల విశ్వనాథం, డిష్ నాయుడు, మల్లెల రవి చందర్, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందు నాయక్, సమ్మయ్య గౌడ్, బీఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ కంచర్ల రామారావు, బేతంచెట్టి విజయ్, తెలంగాణ కేటీపీఎస్ సురేష్, గురవయ్య, పునుగుల ఉదయ్, కుంపటి శివ, వెంకట్ నారాయణ, రంగయ్య, పత్తిపాటి శ్రీను, కోదండరావు, మధు, బూదే గిరి, జక్కుల వెంకటేశ్వర్లు, రవి, బట్టు మంజుల, ఆనంద్, నిర్మాణ కార్మికుల ఆర్గనైజర్స్, వాంగులోత్ హరి రామ్, బి మురళీకృష్ణ, భూక్య లక్ష్మణ్ నాయక్, ఏ చంటి, బద్రు, జమున, కేటీపీఎస్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్

## - ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మధిర ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**



దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని. బాబూ జగ్గీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని పలువురు నాయకులు అధికారులు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్, పి ఆర్ టి యు ల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి



వేరువేరుగా నివాళులర్పించారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. నాగరాజు ఈ. వీరయ్య, సీనియర్ నాయకులు తాళ్లూరి ఆంజనేయులు, మీరాఖాన్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శిళిగిగే యూనియన్ ఆధ్వర్యంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి తూమాటి కృష్ణా రెడ్డి, మధిర మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్సులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొండితోక జయాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంశెట్టి కోటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

# ఘనంగా పుష్పయాగం

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం శ్రీపద్మావతి, అలువేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామికి పుష్పయాగం నిర్వహించారు. స్వామివారికి 11రకాల పూలతో వేదమంత్రోచ్ఛరణులతో పుష్పయాగం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం స్వామివారిని గిరి ప్రదక్షణ గావించారు. ఇదిలా ఉంటే శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం శ్రీవారి తెప్పోత్సవం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన, ఉప ప్రధాన



అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, మురళీమోహన్‌శర్మ, అర్చకుడు రాజీవ్ శర్మ, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

భారతదేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దళిత సమాజాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయి నిలిచి ఉండే గొప్ప ధార్శనికుడిగా బాబూ జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉప ప్రధాని పదవితోపాటు పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు,



అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

42 సంవత్సరాల నుండి శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు నందు శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి 08:00 నుండి అన్నదాన కార్యక్రమం శ్రీ రామ భజన మందిరము, పాత ఇల్లందు నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే ప్రభుత్వంతో సంప్రదింపులు

## - పిఆర్‌టియు

**బోనకల్, ప్రభాతవార్త :**



ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే పిఆర్‌టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తారని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు తెలిపారు. బోనకల్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7వ తేదీన శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీల లో భాగంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధ్యమైనంత తొందరలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చే చైల్డ్ కేర్ లీవ్ ను వారి సర్వీస్ కాలంలో మొత్తం వినియోగించుకునేలా, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాత టైం టేబుల్ విధానాన్ని కొనసాగించేలా చూడనున్నట్లు స్పష్టం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తించేలా తమ ఎమ్మెల్సీ శాసనమండలిలో ఈ సమస్యపై ప్రత్యేకంగా మాట్లాడుతారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి జాప్యం లేకుండా బెనిఫిట్స్ వెంటనే అందేలా తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్టియు రాష్ట్ర నాయకులు రెబ్బా శ్రీనివాసరావు, దిలకత్తుల వెంకటరమణ, లింగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్: సిపిఐ



**బోనకల్, ప్రభాతవార్త :**

గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండలంలోని రాయన్నపేట ఎస్సి కాలనీలో భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన దేశానికి సేవలు చిరస్మరణీయమని, తొలి కార్మిక శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. యువత బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ఆనందరావు, తిరుపతిరావు, యంగల వెంకటి, కిన్నెర పాపారావు, తోటపల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

- రాష్ట్రముఖ్యమంత్రి ఆమోదం
- మైనింగ్ కళాశాలను ఎర్త్‌సైన్సెస్ గా అప్‌గ్రేడ్
- అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- ఫలించిన మంత్రి తుమ్మల కృషి
- దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- సీఎంకు ధన్యవాదాలు తెలిపిన తుమ్మల



కొత్తగూడెం, ఏప్రిల్ 5 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు.

**– 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది.

**– ఫలించిన మంత్రి తుమ్మల కృషి....**

అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**– భద్రాద్రికి మహర్దశ – యువతకు ఉద్యోగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

**–ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి...**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది.

# రామయ్య సేవలో ఐటీసీ

**-ఇటు ఉద్యోగులకు .. అటు భక్తులకు ఐటీసీ సేవలు భేష్**

భద్రాచలం, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ప్రారంభం అయ్యాయంటే ప్రతి సంవత్సరం ఐటీసీ రామయ్యసేవల్లో అనేక విధాలుగా సేవలు అందిస్తూ తరిస్తుంది. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాలకు దేశనలుమూలల నుంచి వచ్చే భక్తులకు, ఉత్సవాలు సమర్ధవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసే బందోబస్తు ఉద్యోగులకు భోజన, అల్పాహారం, మజ్జిగ, మంచినీరు వంటి సౌకర్యాలను కల్పిస్తూ భక్తుల మన్ననలు పొందుతుంది. ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థకు చెందిన జనరల్ మేనేజర్ హెచ్ఆర్ శ్యాంకిరణ్, ఛీఫ్ మేనేజర్ హెచ్ఆర్ చెంగల్‌రావు ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ సాయంత్రం నుంచి 7వ తారీఖు పట్టాభిషేకం కార్యక్రమం ముగింపు (మధ్యాహ్నం) వరకు బందోబస్తుకు వచ్చిన సుమారు 2వేల మంది పోలీసులకు భద్రాచలంలోని పోలీసు కమ్యూనిటీ హాల్ నందు ఉదయం రుచికరమైన అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయాలను ఉచితంగా కల్పిస్తూ అధికారులకు సహకరిస్తుంది. అదేవిధంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని దేశనలుమూలల నుంచి వచ్చే భక్తులకు సారపాక ప్రధాన కూడలిలోను భద్రాచలం నందు సాధువుల మండపం, కోదండరాముడి ఆలయం సమీపం, బస్టాండ్, తదితర ప్రాంతాలలో ప్రత్యేక స్టాల్స్‌లను ఏర్పాటు చేసి 10 క్వింటాల పులిహార ప్యాకెట్లను, లక్ష మజ్జిగ ప్యాకెట్ల, 3 లక్షల వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేస్తుంది. ఇంతటి భారీ స్థాయిలో నిధులు వెచ్చించి అందిస్తున్న సేవలను ఐటీసీ పీడీఎస్‌పీడీని ఇటు స్వచ్ఛంద సంఘాలు, అటు భక్తులు, అధికారులు కొనియాడుతున్నారు.




# సన్నబియ్యం పథకంపై కాంగ్రెస్ గొప్పలు చెప్పుకోవడం హస్యాస్పదం

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

సారపాక, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినట్లుగా గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం సారపాకలోని ఒక రేషన్‌షాపులో ఏర్పాటు చేసిన బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని, అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను మీరు స్వతంగా అమలు చేస్తున్నట్లు చెప్పుకుంటూ రేషన్ లబ్ధిదారుడి ఇంటి వద్దకు వెళ్ళి భోజనం చేసేటటువంటి నాటకీయ ఘటనలు రూపొందించడం సిగ్గుచేటని, మీ చేష్టలు ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని జోష్యం చెప్పారు. ఇక నుంచి ప్రతి రేషన్‌షాపు ముందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెళ్ళి ప్రజలకు క్లుప్తంగా వివరిస్తామని, ప్రజలకు అందే రేషన్ పంపిణీలో కేంద్రం వాటా ఎంత ..? రాష్ట్రం వాటా ఎంత అన్నది తెలియపరుస్తామని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీరకా సాయిశ్రీను, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గుగులోత్ బాలునాయక్,కుంజా ధర్మా, శ్రీనివాస్ గౌడ్, జల్లారపు శ్రీనివాస్ రావు,పసుమర్తి సతీష్, దుప్పటి సురేష్,రవినాయక్, నాగబాబు గారు, రవిపాటేల్, బిమ్ స్ నాయకులు బిజ్జం అశోక్ రెడ్డి,వై.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు పర్ణశాలలో శ్రీసీతారాముల కళ్యాణం

- -స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- -స్నానఘట్టాల వద్ద షవర్‌బాత్‌లు, గజ ఈతగాళ్ళు, తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు సిద్ధం
- -స్వామి వారి దర్శనం సులభతరంగా చేసుకునేందుకు దేవాలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి





దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆదివారం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అభిజిత్‌లగ్నమందు శ్రీసీతారాముల కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయం పక్కనే ఉన్న కళ్యాణ మండపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయం నుంచి కళ్యాణమండపం వరకు చలువ పందిళ్ళు నిర్మించారు. భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు వీలుగా కళ్యాణ మండపం మందు చలువ పందిళ్ళు నిర్మించి కూలర్‌లను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గోదావరి పుష్కరఘాట్‌ల వద్ద తాత్కాలిక డ్రస్సింగ్‌రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించారు. ఎప్పటికప్పుడు పర్ణశాలలోని శానిటేషన్, క్లోరినేషన్ నిర్మిస్తున్నారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో బీ.రామకృష్ణ, పర్ణశాలలోని నవమి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దేవాలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పర్ణశాలకు వచ్చే భక్తులు స్వామి వారి దర్శనం సులభతరంగా చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. గోదావరి స్నానఘట్టాల వద్ద గజ ఈతగాళ్ళను సిద్ధం చేశారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గోదావరి నది వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లను చేశారు. భద్రాచలంకు వచ్చిన భక్తులు పర్ణశాలకు రానుండడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మండల అధికారులు సర్వం సిద్ధం చేశారు. దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాలు అందేలా చర్యలు చేపట్టినట్లు పర్ణశాల దేవాలయ ఇంచార్జ్ ప్రభాతవార్తకు తెలిపారు.







# మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**విద్యతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు**

**మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి**

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ లో జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :** మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు. విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు. మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయవద్దని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ జమళ్ళముడి దాస్ మహారాజ్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువుకున్నారని తెలిపారు. కార్మికులకు కార్మిక చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయంటే దానికి కారణం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మీ సేవా యూనిట్ల ఏర్పాటును వేగవంతంచేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వేలాది మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముడుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్ లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

శనివారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోబాబు జగ్జీవన్ రామ్ జయంతిని ని బార్ అసోసియేషన్ హాల్ లో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్, అర్చనా కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం లోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించినారని, తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసినారని, బాబూజీ స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని, . జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గద్దల్ దిలిప్ కుమార్, కార్యవర్గం సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు కమిషనరేట్‌లో జగ్జీవన్ రామ్ జయంతి

**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 5 ప్రభాతవార్త**





నగరంలోని జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయం శనివారం దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, తొలుత ఆయన చిత్రపటానికి జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు, సభ సమాజ స్థాపన కోసం జగజీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు, ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏ నరేష్ కుమార్, జి ప్రసాదరావు. ఏసీపీ లు ,రమణమూర్తి, తిరుపతిరెడ్డి ,రవీందర్ రెడ్డి సిఐలు స్వామి , దోమల రమేష్ ,ఆర్ఐ కామరాజు ,సెక్షన్ సూపర్డెంట్ జానకిరామ్ , ఐటీ కోర్ టీం ఎస్సై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,



## హార్వెస్ట్ ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 5, ప్రభాత వార్త:** జగ్జీవన్ రాం 118వ జయంతిని పురస్కరించుకొని హార్వెస్ట్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడకులకు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.రవి మారుత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గానికి చెందిన తాను అంచెలంచెలుగా ఎదిగి భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారాని, 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతిని త్రివేణి పాఠశాలలో హాస్టల్ విద్యార్థుల సమక్షంలో వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జగజీవన్ రామ్ జాతికి చేసిన సేవ మరో లేనిదని ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మహనీయుల జయంతి వర్ధంతి వేడుకలను జరుపుకోవడం వారిని గుర్తు చేసుకోవడం వారి మార్గంలో నడవడం భావితరాలకు అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్05 :**

మణుగూరు పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ, ఉసికెల కొండయ్య మాదిగ, బోయిళ్ల వెంకటేశ్వర్లు మాదిగ, అర్రా కనకయ్య మాదిగ, చెక్క రమేష్‌మాదిగ, పొదుతూరి కళ్యాణ్‌మాదిగ, మోదుగు తిరుపతి మాదిగ, చిట్యాల రజిత మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**- మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో**

మణుగూరు పట్టణంలోని బాపూజీనగర్‌లో మాదిగ జేఏసీ రాష్ట్రప్రచారకార్యదర్శి సిద్దెల తిరుమలరావు ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**- మణుగూరు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో**

మణుగూరు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి బార్‌అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ చిర్రా రవికుమార్, గద్దల సాంబశివరావు, సర్వేశ్వరరావు, వాగబోయిన రమేష్, బిక్కసారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- సమావేశంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం**



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 05 :**

మండలం లోని ఎస్కేటి ఫంక్షన్ హాల్ లో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాబు, జై భీమ్, జై సంవిధన్ ముఖ్య కార్యకర్త ల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ని పార్లమెంట్ లో బీజేపీ నాయకులు అమిత్షా అహంకారపూరిత వాక్యాలకి క్షమాపణ చెప్పాలని,ఓటు హక్కు కల్పించి సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు స్ఫూర్తిదాయకమని ప్రజాస్వామ్యం పై ఏమాత్రం నమ్మకం లేని బిజెపికి పరిపాలించే నైతిక అర్హత లేదు అని జై బాబు జై భీమ్ జై సంవిధన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం**

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్05 :**

రాష్ట్రప్రభుత్వం ఆరుపథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండలస్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్‌ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అనేకసమస్యలు పేరుకుపోయి ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి సమస్యలను అధ్యయనం చేయాలన్నారు. కేంద్రరాష్ట్రప్రసభుత్వాలు చెబుతున్న అభూతకల్పితాలను ప్రజలకు



తెలియజేయాల్సిన బాధ్యత సీపీఎం కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, పిట్టల నాగమణి, మడి నర్సింహారావు, పద్మ, గౌరి, సుధాకర్, ఉత్తమ్, భీమయ్య, రమేష్, కోటయ్య, నర్సింహారావు, వెంకట్రావు, బసవయ్య, విల్సన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటయోధులు బాబు జగ్జీవన్‌రామ్

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్05 :**



సామాజిక సమానత్వం అంటరానితనం నిర్మూలన కోసం జీవితాన్ని ధారపోసిన పోరాటయోధులు బాబూ జగ్జీవన్‌రామ్ అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 118జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితంచేసిన మహనీయులని అన్నారు. అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆయన కొనియాడారు. తొలుత బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు ధరఖాస్తుల స్వీకరణ

**- ప్రిన్సిపాల్ బండారుపల్లి రవి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్05 :**



మణుగూరు గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమసంవత్సరం అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బండారుపల్లి రవికుమార్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం పరీక్షలు రాసిన, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 7వ తేదీన ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల నుంచి డిగ్రీ బీఎస్సీ, బీకాం, బీఏ, ఆయా గ్రూపులవారీగా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆసక్తిగల విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## దశదినకర్మలకు హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 05 :**

అశ్వాపురం మండలంలోని గోపాలపురం గ్రామం లో ఇటీవల కాలం లో అనారోగ్యంతో మరణించిన మనం దినపత్రిక రిపోర్టర్ మదమంచి సత్యనారాయణ దశదినకర్మలకు అశ్వాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా అశ్వాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెలమ రాజేందర్ మాట్లాడుతూ.. మా ప్రెస్ క్లబ్ ఒక మంచి రిపోర్టర్‌ని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని, మా ప్రెస్ క్లబ్ తరఫున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి రాధాకృష్ణ, ట్రెజరర్ గోపినాథ్, సహాయ కార్యదర్శి అంజనరావు, లెనిన్, నగేష్, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్05 :**

మణుగూరు సరక్షాబస్టాండ్ వద్ద శ్రీమొల్ల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రాన్ని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందసంస్థ వ్యవస్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్‌రావు, గుడిమెట్ల బాలకృష్ణ, శిరీష, అనిత, రాజకుమారి, తరంగిని, భారతి, వెంకటేశ్వర్లు, నరేంద్ర, సాంబయ్య, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి మ్యూజియంలో లంబాడీల బొమ్మలను తక్షణమే తొలగించండి: ఏఎస్‌పి



**గుండాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో శనివారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండలం ప్రధాన కార్యదర్శి జి సుధాకర్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూణెం రమణబాబు పాల్గొని మాట్లాడుతూ, ఆదివాసి సంస్కృతికి, సాంప్రదాయాలకు విరుద్ధంగా ట్రైబల్ మ్యూజియం భద్రాచలంలో ఏర్పాటు చేసిన లంబాడిల బొమ్మలను తక్షణమే తొలగించాలి లేదంటే ముట్టడి తప్పదని హెచ్చరించారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను, ఆదివాసీల ఔన్నత్యాన్ని గత,ప్రస్తుత ఆచార వ్యవహారాలను బాహ్య ప్రపంచానికి మరియు భవిష్యత్ తరాలకు తెలియపరిచే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత పి.ఓ.ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ట్రైబల్ మ్యూజియం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. కానీ గుజరాత్, మహారాష్ట్ర,రాజస్థాన్ నుంచి వలస వచ్చిన లంబాడాల సంస్కృతి సాంప్రదాయాలను తెచ్చి మా ఆదివాసి మ్యూజియంలో పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. లంబాడీల సంస్కృతి పైన మీకు(తెలంగాణ ప్రభుత్వం కి) అంత మక్కువ,ఇష్టం ఉంటే మైదాన ప్రాంతంలో వారి కొరకు(లంబాడా ల) కొంత ప్రాంతాన్ని కేటాయించి, మాజీ ముఖ్యమంత్రి గారి వలే ఏ విధంగానైతే హైదరాబాదులో బంజారా భవన్,ఆదివాసి భవన్ అని విడివిడిగా భవన్ నిర్మించి కేటాయించినారో, అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న మీరు కూడా వారికి వేరే మ్యూజియాన్ని నిర్మించి ఇవ్వండని సూచించారు.అంతే తప్ప మా మ్యూజియంలో లంబాడీల సంస్కృతిని పెట్టడం వల్ల మా సంస్కృతి సంప్రదా యాలు నాశనమయ్యే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో ఎటువంటి సంబంధం లేనటువంటి మైదాన ప్రాంతాలలో ఉన్న లంబాడీలను మా మ్యూజియంలో ప్రతిక్షేపించడం చాలా బాధాకరం. లంబాడీలు ఎస్టీలు కాదని పార్లమెంట్లో ఎస్టీలుగా వారిని గుర్తించినట్లు ఎటువంటి ఆధారాలు కానీ,ఎటువంటి అమెండ్మెంట్ జరగలేదని, వీరిని(లంబాడీలు) కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే జీవో ఎంఎస్.149 ద్వారా కేవలం చదువుల కొరకు మాత్రమే ఎస్టీలుగా తీసుకొచ్చారని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 2011లో నాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హైదరాబాదు నందు డబ్ల్యూ పి 5641 2011 తో లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ద్వారా సవాల్ చేశామన్నారు. కానీ,నేటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడీలను ఎస్టీలుగా గుర్తించినట్టు కౌంటర్ పిటిషన్ నేటికీ దాఖలు చేయలేదు. అంటే దీని అర్థం లంబాడీలు ఎస్టీలు గా గుర్తింపు ఉన్నట్టు ప్రభుత్వం దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని, అటువంటప్పుడు మా సంస్కృతి సాంప్రదాయాలను కించపరిచే విధంగా మా ఆచార వ్యవహారాలను తుంగలో తొక్కే విధంగా వేరొక సంస్కృతిని తీసుకువచ్చి మా మ్యూజియంలో పెట్టడం ఎంతవరకు కరెక్ట్. దీనిని ఆదివాసి సంక్షేమ పరిషత్ ముక్తకంఠంతో ఖండిస్తుంది అన్నారు. లంబాడీల విగ్రహాలను తక్షణమే తొలగించనట్లయితే కచ్చితంగా సీఎం ప్రోగ్రాం ని అడ్డుకుంటామని హెచ్చరించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారు మరియు భద్రాచలం ఐటీడీఏ పీవో చొరవ తీసుకొని లంబాడి విగ్రహాలను ఆదివాసి మ్యూజియం నుంచి తొలగించి మా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి మా ప్రాంతలో ఒక గొప్ప అధికారిగా ఆదివాసీల గుండెల్లో ముద్రించు కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ సభ్యులు జబ్బ సుదర్శన్, జబ్బ ప్రశాంత్, పూనేం చరణ్, ఎల్పు పవన్, పూనేం రాంబాబు, చింటూ, పూనేం రామనాథం, పూనేం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు ధర నిర్ణయం

### - గత ఏడాది కంటే 31 పైసలు పెంపు

**గుండాల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో తునికాకు పోరాట సమితి ఆధ్వర్యంలో కార్మికులు, తునికాకు కాంట్రాక్టర్ల మధ్య జరిగిన చర్చల్లో శనివారం 50 ఆకుల తునికాకు కట్టకు 31 పైసలు పెంచారు. గత ఏడాది 50 ఆకుల కట్టకు మూడు రూపాయలు ఉండగా ఈ ఏడాది ప్రభుత్వం మరో 30 పైసలు పెంచి మూడు రూపాయల 30 పైసలుగా ధరను నిర్ణయించింది. నేడు కాంట్రాక్టర్లు, కార్మికుల మధ్య జరిగిన చర్చల్లో 1 పైసా పెంచుతున్నట్లు గుత్తేదారులు ప్రకటించారు. దీంతో 50 ఆకుల తునికాకు కట్టకు మూడు రూపాయల 31 పైసలుగా ధర నిర్ణయం జరిగింది. కళ్ళేదారులు కమిషన్ హ్యాండ్లింగ్ చార్జీలు గత సంవత్సరం అమల్లో ఉన్న రూ 332 .75 పైసలు ఉండగా ఏడాది 10 శాతం చార్జీలు పెంచుతున్నట్లు కాంట్రాక్టర్లు ఒప్పుకున్నారు దీంతో రు.366.పై నిర్ణయం జరిగింది. తునికాకు సేకరణ సమయంలో ప్రమాదానికి గురైై వారికి కాంట్రాక్టర్ ప్రథమ చికిత్స ఖర్చులు భరించాలని మెరుగైన వైద్యం కోసం వాహన సదుపాయాన్ని కల్పించాలని ప్రభుత్వం ఇన్సూరెన్స్ అమలు అయ్యే



విధంగా కాంట్రాక్టర్ మరియు ప్రజాప్రతినిధులు కృషి చేయాలి అన్నారు. తునికాకు పెంచిన చార్జీలు గుండాల, సాయన్నపల్లి, నీలాద్రి పేట, గంగారం, కంబాలపల్లి, ఏ, బి, సి. కాచన పల్లి, సుదిమల్ల, ధనియాలపాడు, కొమరారం, చెట్టుపల్లి, యానంబయలు ఏ, బి, సి, డి. పాల్వంచ వైల్డ్ లైఫ్ కల్లాలకు వర్తిస్తుందని తెలిపారు. ఈ చర్చల్లో తునికాకు పోరాట కమిటీ అధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, కన్వీనర్ చిన్న రాజన్న ఆవునూరి మధు, కొమరం శాంతయ్య, రేసు ఎల్లయ్య, రమేష్, చంద్రన్న వర్గం వెంకటేశ్వర్లు, సైదులు, గోపన్న, కొమరం సత్యనారాయణ, ముంత జీకులు అజ్జు, ఖుద్దూస్, కాంట్రాక్టర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం



**ఇల్లందు అర్బన్ ఏప్రిల్ 5, ప్రభుతవార్త :**

ప్రభుత్వంతో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య అన్నారు. శనివారం ఇల్లందు పట్టణంలోని 11వ వార్డు నందు పది, పదకొండు వార్డులకు సంబంధించిన మహాసభలను ఏర్పాటు చేశారు. ముందుగా సిపిఐ జెండాను కొంగర వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలైన 6 గ్యారంటీలను అమలు చేయాలని, అమలు చేసేవరకు సిపిఐ పార్టీ పరంగా పోరాటం చేస్తామని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని చూపించాలన్నారు. ఇల్లందులో నూతన జె కే ఓసి విస్తరణ ద్వారా సింగరేణి కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా, నిర్వాసిత ప్రాంతాలకు మెరుగైన ఆర్ ఆర్ ప్యాకేజీని ప్రకటించి వెంటనే ఓసిని ప్రారంభించాలని అన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ నాయకుల ప్రాబల్యం రానురాను పెరిగిపోతుందని, సింగరేణిలో కార్మిక సంఘాల ప్రాతినిధ్యం క్రమక్రమంగాతగ్గిపోతుందని అన్నారు. ఇల్లందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాలను కలుపుకొని ఓ పవర్ ప్లాంట్ ను సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేయొచ్చు అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కొత్తగూడెం, ఇల్లందు సోలార్ ప్లాంటు ద్వారా కొన్ని కోట్ల నష్టం సింగరేణి సంస్థకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, బాస శ్రీనివాస్, కుమ్మరి రవీందర్, రాజారామ్, సుందర్,విజయ, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## చలో జోడెన్ ఘాట్

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమిలో, నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కోకన్వీనర్ మీసం నరసింహారావు అన్నారు.ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని,అన్నీ జిల్లాల మండల కమిటీ డివిజన్ కమిటీ జిల్లా కమిటీ మరియు అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకులు హాజరవుతారని అన్నారు. ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించి నున్నట్లు తెలిపారు.,మనుగడ ను కోల్పోతున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు,చట్టాలను జి, ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు., రాష్ట్రము లో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశ కు గురైందని ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని,ఆదివాసీల భూములు పరాయి కర్ణకు గురైనయని,ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని,ఆదివాసీల పై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ మహా సభల కరపత్రలను ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామపంచాయతీ సీతానగరం గ్రామము మామిడిగూడెం గ్రామపంచాయతీ తీగలంచ గ్రామము కుల పెద్దలు యువకుల సమక్షంలో కరపత్రాలు ఆవిష్కరించారు.

## పాషన్న స్థూపకావిష్కరణను జయప్రదం చేయండి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ పాషన్న స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని శనివారం ఇల్లెందు మండల పరిధిలోని రామ్మోహన,ఉషా, కళ్యాణి,రామచంద్ర టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించారు. తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు,పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగుదశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు.కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.కామ్రేడ్ పాషన్న 24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ పాషన్న స్మారకార్థం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఏప్రిల్ 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి శివారపు శ్రీధర్,ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మైబాద్ జిల్లా నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జారె





**- రూ.1.82కోట్ల ఎస్సీసబ్‌ప్లాన్ అభివృద్ధి పనులకు భూమిపూజ**

**అశ్వారావుపేట ప్రభాతవార్త:**

మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఆయన మండలంలోని ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.1.82కోట్ల నిధులతో మంజూరైన పనులను ప్రారంభించారు. మండలంలోని అచ్యుతాపురం ఎస్సీ కాలనీ, నారంవారిగూడెం ఎస్సీ కాలనీ, తిరుమలకుంట ఎస్సీ కాలనీ, కొత్త మామిళ్ళవారిగూడెం ఎస్సీ కాలనీ, వినాయకపురం ఎస్సీ కాలనీ, కోయరంగాపురం ఐటిడిఎ బ్రిడ్జి, నారాయణపురం ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులను కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. అచ్యుతాపురంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జరిపారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే జారె ఆదినరారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటికి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతీహామీ అమలు చేస్తామని త్వరలోనే రేషన్‌కారుర్డులు, ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించిన జారె అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చిరు. వినాయకపురం శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయం జాతర సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మహిళలను ఘనంగా సన్మానించి నూతన వస్త్రాల అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ రాజ్ డిఇ శ్రీధర్, ఎఇ అక్షిత, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సుంకవల్లి వీరభద్రం, ప్రమోద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి కృత్రిమ కాలు

**దమ్మపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో కాలుకోల్పోయిన బాధితునికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో కృత్రిమ కాలు ఏర్పాటు చేయడం జరిగింది. మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామానికి చెందిన జోనుబోయిన పుల్లారావు ప్రమాదంలో కాలు కోల్పోగా నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక నాయకులు ఎమ్మెల్యే జారెకు తెలిపారు. దీంతో స్పందించిన ఆయన జెర్మన్ టెక్నాలజీతో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలు ఏర్పాటు చేసిన జారె మండల పర్యటనలో ఉన్న జారె బాధితునికి స్వయంగా కృత్రిమ కాలును ధరింపజేశారు. అనంతరం అదే గ్రామంలో గుండె సంబంధిత వ్యాధితో వ్యాధితో మరణించిన తాళ్ళ వెంకటస్వామి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వెంకట స్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## జగ్జీవన్ జయంతి వేడుకలు

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 5 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి సమాజాన్ని సమానత్వ బాటలో నడిపించిన గొప్ప నేత. ఆయన దళితుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు. పార్లమెంటులో నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఆయన రాజకీయ జీవితం భారత రాజకీయం, సామాజిక న్యాయం, వ్యవసాయ రంగం, రక్షణ రంగాలలో చిరస్మరణీయమైనది. రక్షణ మంత్రిగా 1971లో పాకిస్థాన్‌తో యుద్ధంలో విజయానికి మార్గదర్శిగా నిలిచారు. వ్యవసాయ మంత్రిగా గ్రీన్ రివల్యూషన్‌ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన జీవితం నిరీక్షణలో ఉన్నవారికి ఆశాజ్యోతి. ప్రతి న్యాయవాది సమాజంలో సామాజిక న్యాయం సాధనలో భాగస్వామిగా మారాలన్నది జగ్జీవన్ సందేశం అన్నారు, ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు జే.గోపికృష్ణ, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, క్రీడల సాంస్కృతిక కార్యదర్శి ఉప్పు అరుణ్, కోశాధికారి కే. చిన్నికృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి, మాలోత్ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు వెంకటరత్నం, మనోహర్ రావు, ఎస్వి రామారావు, జి రామ్మూర్తి, మల్లెల ఉషారాణి, పద్మనాభం, మునిగడప వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శివారెడ్డి, బండ్ల రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, పాల రాజశేఖర్, నాయుడు, మేకల దేవేందర్, వడ్లకొండ హరి, డి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు,



## తల్లాడలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త**



డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం తల్లాడ గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వి.సురేష్‌కుమార్ బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సంగ్రామంలో బాబు జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలను వివరించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు.




## వ్యవసాయ కళాశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి



**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

స్థానిక వ్యవసాయ కళాశాలలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యాపకులు మాట్లాడుతూ అత్యధిక సంవత్సరాలు కేంద్ర మంత్రిగా చేయడంతో పాటు వివిధ రంగాలలో ఆయన చేపట్టిన సంస్కరణలు గురు చేసుకున్నారు. హరిత విప్లవంలో ఆయన ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం రామ్‌ప్రసాద్, డాక్టర్ శ్రావణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118వ జయంతి



**దమ్మపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సెక్రటరీ కొలికిపోగు కాంతారావు మాదిగ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలను ఎదిరించి పీడిత ప్రజల పక్షాన నిలిచి అతిచిన్న వయసులోనే చట్టసభలకి ఎన్నికై ఎక్కువ కాలం పార్లమెంట్‌సభ్యునిగా, కేంద్ర మంత్రిగా అనేక పదవులలో కొనసాగి రికార్డు సృష్టించారని అన్నారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీని ఎదిరించి నిలిచి ఆమెతోనే శభాష్ అనుపించుకున్న ధీరశాలి అని, తూర్పు పాకిస్తాన్‌గా పిలవబడే బంగ్లాదేశ్ విముక్తికోసం పాకిస్తాన్‌తో యుద్ధం చేసి గెలిచిన భారత రక్షణశాఖకు ఆయనే మంత్రి కావడం విశేషమని, చివరిగా ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సేవలు దేశానికి అందించిన భరతమాత ముద్దుబిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫకీరయ్య, అశోక్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# లోలెవల్ బ్రిడ్జితో 20 గ్రామాల ప్రజలు ఇబ్బందులు

- వాగు ఉధృతితో డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రమాదం
- మంత్రి గారూ హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయండి..
- వర్షాకాలం వస్తే లోలెవల్ బ్రిడ్జితో రాకపోకలు బంద్
- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని వైనం - ప్రమాదాలు

జరిగితేనే స్పందిస్తారా..?



**కారేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

కారేపల్లి మాదారం గ్రామాల మధ్య గల పేరుపల్లి గ్రామ సమీపంలో బుగ్గ వాగుపై కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన లో లెవెల్ బ్రిడ్జి తరచుగా వరద ఉధృతికి ఏర్పాటుచేసిన పిల్లర్ల చుట్టూ మట్టి కొట్టుకుపోయి కృంగిపోయే స్థాయికి చేరుకుంది. దీనికి తోడు బ్రిడ్జి పైన వేసిన స్లాబ్ రంధ్రాలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది . ఇటీవలే కారేపల్లి పేరుపల్లి బుగ్గ నాకు వరకు బీటీ రహదారి పనులు చేపట్టారు. అయితే లో లెవెల్ బ్రిడ్జి వరకు రోడ్డు వేసి మరమ్మత్తులు చేయనున్నారు . కాగా మిగతా ఐదు కిలోమీటర్ల రహదారి మార్గానికి నిధులు మంజూరు కాకపోవడంతో కేవలం ఐదు కిలోమీటర్లు మాత్రమే పూర్తవుతుంది. ఇది ఇలా ఉంటే కొన్ని సంవత్సరాల తరబడి రహదారి మార్గంపై వర్షా కాలం వచ్చిందంటే బుగ్గవాగు ఉధృతితో వాహనాల రాకపోకలు నిలిచిపోవడం విదితమే. హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినా ఎవరూ పట్టించుకోవడంతో 20 గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. ముగ్గురు జిల్లా మంత్రులు ఈ సమస్యను పరిష్కరించాలని సంబందిత గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లిమాదారం ప్రధాన రహదారి మార్గంలో పేరుపల్లి సమీపం వద్ద బుగ్గవాగుపై లోలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసి సంవత్సరాలు దాటుతుంది. ప్రతీ ఏడాది వర్షాకాలంలో బుగ్గవాగు ఉధృతి తీవ్రంగా ఉండటంతో బ్రిడ్జిపైన 5 అడుగుల వరదనీరు ప్రవహిస్తూ ఉంటుంది. దీంతో ఈ రహదారి మార్గంలో నడిచే వాహనాల రాకపోకలు వరద ప్రవాహం తగ్గేంతవరకు నిలిచిపోతాయి. ఈ మార్గం ద్వారానే చిన్నంగలగడ్డ ఒడ్డుగూడెం, చిన్నకట్టుగూడెం, నిజాంపేట, మహబూబాబాద్, ప్రధాన రహదారి మార్గానికి వందలాదివాహనాలు ప్రతి నిత్యం తిరుగుతూ ఉంటాయి.. అదేవిధంగా ఖమ్మం మాదారం గ్రామాల మధ్య 8 ట్రిప్పులు ఆర్టీసీ బస్సు తిరుగుతూ ఉంటుంది గతంలో ఇదే మార్గంలో గుంపెళ్లగూడెం గ్రామ సమీపంలో నక్కలవర్రె వాగువద్ద ప్రమాదం జరిగి ఇరువురు మృతి చెందిన విషయం విదితమే. ఈ సంఘటన జరిగిన తరువాతనే అదికారులు అప్రమత్తమై రూ.25లక్షలకు పైగా నిదులు మంజూరి చేయడంతో నక్కలవర్రెపై హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులుగానీ, రాజకీయ పార్టీలు గానీ ప్రజాప్రతినిధులు గానీ స్పందిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నిత్యం తిరిగే వాహనదారులు వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. గత పది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగు పక్కనే గల డబుల్ బెడ్రూం లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే లో లెవల్ బ్రిడ్జి ఉండటంతోబుగ్గవాగుసమీపంలోనే డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పగించారు. దీంతో ప్రతి ఏడాది సంబందిత లబ్దిదారులను సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమంలో అదికారులు అప్రమత్తం అవుతారు. ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్న ఈ ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబందించి పలుమార్లు ఎంఎల్ఏ ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞాపన పత్రాలుకూడా అందజేసిన ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటికైనా బాదిత గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఆగిపోయిన మూడు కిలోమీటర్ల రాదారికి నిధులు మంజూరు చేయడంతో పాటు హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లు జోక్యం చేసుకునసహకరించాలని మండల వాసులు కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వైరా మున్సిపాలిటీ నందు బాబు జగజ్జీవన్‌రావ్ 118వ జయంతి



**వైరా, ఏప్రిల్05, ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ నందు బాబు జగజ్జీవన్‌రావ్ 118వ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు బాబు జగజ్జీవన్‌రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబు జగజ్జీవన్‌రావు సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలి
- విలువలతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరం
- జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ



**కామేపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

విద్యారంగంలో రాణిం పుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన కామేపల్లి లో అమిరినేని ఎడ్యుకేషనల్ సొసైటీ గీతాంజలి విద్యాల యంలో వార్షికోత్సవ వేడుకల ను ఆ విద్యాలయం అధినేత అమిరినేని దయానంద్ ఆధ్వ ర్యంలో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల భా గస్వామ్యంతో శనివారం ఘ నంగా నిర్వహించారు. ఈ వేడు కల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డిఈ ఓ సత్యనారాయణ మా ట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యారంగంలో రాణించి ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపుని చ్చారు. గీతాంజలి విద్యాల యంలో విద్యార్థులకు క్రమ శిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించి స్ఫూర్తిదా యకంగా నిలవడం, ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందటం గర్వకారణం అన్నా రు. కరస్పాండెంట్ అమిరినేని దయానంద్, ఉపాధ్యాయుల బృందంను అభినందించారు. విద్యార్థుల ప్రతిభ పాటవాల ను, సామర్థ్యాలను సాధించ డం సైతం ప్రశంసనీయమన్నా రు. నేటి సమాజంలో విలువల తో కూడిన విద్యను విద్యార్థుల కు అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఎంతై నా ఉందన్నారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఇబ్రహీం సాజిదా బేగం దంపతుల కుమార్తె షేక్ సల్మా తోపాటు పలువురు విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. వారి ప్రతిభను ప్రశంసించా రు. పండుగ వాతావరణంలో నిర్వహించిన విద్యాలయం వార్షికోత్సవ వేడుకల్లో విద్యా ర్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్క ృతిక కార్యక్ర మాలు ప్రతి ఒక్కరినీ ఎంతగా నో అలరించాయి. ఈవేడుకల్లో ఫెమ కన్వీనర్ మువ్వా శ్రీనివా సరావు, ట్రస్మా స్టేట్ వ్యవస్థాప క అధ్యక్షులు కేశ వీరన్న, ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ ఐ వి రమ ణ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, ట్రస్మా జి ల్లా కార్యదర్శి నాయుడు వెంక టేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎం. నసరయ్య, జిల్లా ఉపాధ్య క్షులు కే. వెంకటేశ్వరరావు, వెం కమరాజు, ఉపాధ్యాయులు ఏ. రామారావు, జి. రమేష్, గ్రా మ పెద్దలు భాగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా కాంగ్రేస్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావ్ 118వ జయంతి వేడుకలు



**వైరా, ఏప్రిల్05, ప్రభాతవార్త:**

వైరాలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావ్ 118వ జయంతి వేడుకలు కాంగ్రేస్ వైరా పట్టణ కార్యదర్శి ఏదునూరి సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్‌రావ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏదునూరి సీతారాములు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త రాజకీయవేత్త పార్లమెంటులో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదువులు చేపట్టిన గొప్ప నాయకత్వం కలిగిన నాయకుడని ఈ సందర్భంగా కొనియాడారరు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పాలేటి నరినసంహారావు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, వీరంశెట్టి సీతారాములు, పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, కన్నెగంటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జిల్లా నాయకులు సమావేశంలో పాల్గొన్న బానోతు మదన్‌లాల్

- మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మదన్‌లాల్



**వైరా, ఏప్రిల్05, ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లో ఎర్రబల్లిలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నివాసంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో వైరా మాజీ శాసనసభ్యులు, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాది

- పిల్లల్ని సరైన దిశలో ప్రోత్సహించండి
- బెటాలియన్ కమాండెంట్ పెద్దబాబు
- విశ్వశాంతిలో 110 మందికి చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం..



**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**



విద్యార్థి దశలో చదువుతోపాటు విభిన్న రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు ఖీడా సంధింగ్ఖి గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యక్ష దైవాలు... సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలుపిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది 62 మంది విద్యార్థులతో సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పరిమెంట్స్" అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబా , పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ

**వేంసూర్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :**



వేంసూర్లో గత నాలుగు నెలలుగా ప్రభుత్వ భూముల్లో గుడిసిలేసుకుని నివాసముంటున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గత నాలుగు నెల క్రితం ఆక్రమించి పేదలు గుడిసెలు వేసుకోవడం జరిగింది,అట్టి స్థలాలకు పట్టాలి ఇచ్చి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.పేదలు ఇళ్లు లేక స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో మూడు నుండి ఐదు కుటుంబాలు నివాసం ఉంటున్నాయని,వారందరినీ ఆదుకొని ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని,కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల స్థలాలు పట్టాలు మరియు ఇళ్లు ఇచ్చి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటమ్మ, షేక్ రంజాన్ బి.సీతమ్మ, ఇస్మాయిల్, అంజమ్మ, రంగయ్య, సుబ్బారావు, తుమ్మల సీత, వెంకటేశ్వరరావు, హమీద్, జయలక్ష్మి, సుబ్బారావు, శారద, అజయ్, ఇట్టా వెంకటేశ్వరరావు, చెన్నారావు, జములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారంలో శ్రీ కోదండ రామాలయం వేడుకలు..

- హాజరైన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే..

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**





సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో ఏం చేసియున్న శ్రీ కోదండ రామాలయం నిర్మాణాలు చేసి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు శేషగిరిరావు నరుకుల్ల అప్పారావు రావి నాగేశ్వరరావు ఉడతనేని అప్పారావు కొలపనేని ధనుంజయ్ తదితరులఆధ్వర్యంలో స్వామివారి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 1వ తేదీ నుంచి రామాలయం ప్రాంగణంలో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు పై కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరు కాగా ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి తుమ్మల ఎమ్మెల్యే మట్ట రాగమయిలకు పై ఆలయ కమిటీ బాధ్యులు తో పాటు స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీ చేస్తా జేష్ట అప్పారావు ములకలపాటి విష్ణువర్ధన్ రావు కోడిమల అప్పారావు తదితర ప్రముఖులు ఉన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ

**కల్లూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**

చారుగుండ్ల అచ్యుత సీతారామారావు రాజేశ్వరి దంపతుల 50 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా చారుగుండ్ల కిరణ్ (కల్లూరు) ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలనే సంకల్పంతో శనివారం కిరణ్ ప్రయాణికులు అందరికీ మజ్జిగ పంపిణీ చేయడం పట్ల టీం సత్తుపల్లి తరపున ప్రయాణికుల తరపున కల్లూరు మండల ప్రజల తరపున ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలుపుతూ... చారు గుండ్ల అచ్యుత సీతారామారావు రాజేశ్వరి లకు 50 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




## వెంగళ రావు నగర్‌లో చలివేంద్రం ఏర్పాటు



**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావు నగర్లోశుక్రవారం యూత్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై అశోక్ కుమార్ చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం ఎస్సై అశోక్ మాట్లాడుతూ యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ సమాజానికి, ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రావు నగర్ యూత్ అధ్యక్షుడు ఎస్.కె జానీ బాషా,సెక్రెటరీ చాంద్ పాషా, అన్వర్ షా, ఎండి ఫజల్ బాబా, మహేంద్ర భాష, రహీం, జాకీర్,బాజీ, మైబు,ఆసిఫ్, అహ్మద్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఖాన్ ఖాన్ పేట గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ

**కల్లూరు, ఏప్రిల్ 05, ప్రభాతవార:**



కల్లూరు పట్టణం, ఖాన్ ఖాన్ పేట గ్రామంలో షాప్ నెం,5 లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు జరగకుండ చూడాలన్నారు .ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బంకా బాబు,బి.సి మండల నాయకులు రాజబోయిన శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, పి.యస్.ఆర్ యూత్ అధ్యక్షుడు ధరావత్ రవికుమార్, డీలర్ మేరుగు మాల్యాద్రి, రామకృష్ణ, కొండలరావు, వస్రం, రాధ, జ్యోతి, మహిళలు, మండలం కాంగ్రెస్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## - నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త॰**

రైతాంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. శనివారం నాచేపల్లి గ్రామ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముజ్జుగూడెం గ్రామం నందు ఏర్పాటు చేసినధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం మొదటి గ్రేడ్ రకంకు ధర రూ.2320లు, రెండవ గ్రేడ్ రకంకు ధర రూ.2300లు చెల్లిస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం తేమశాతం లేకుండా ఆరబెట్టుకుని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ వైస్‌చైర్మన్ రేగళ్ళ రవి, సభ్యులు నల్లాని మల్లిఖార్జున్‌రావు, గంట జగన్నాధం, సిరికొండ బ్రహ్మయ్య, సొసైటీ ఇన్‌చార్జ్ సిఇవో వీరబాబు, సొసైటీ సిబ్బంది అశోక్, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు అభివృద్ధే లక్ష్యం..

**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :**

రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శివాలయం బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన రూ.5లక్షలతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ వచ్చిన ఏడాదిలోనే రూ.1కోటి వ్యయంతో సీసీ రోడ్లు, రూ.5.36కోట్లతో బీటీ రోడ్లు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్



కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తామని, పదవుల కోసం కాకుండా కేవలం గ్రామం కోసం, గ్రామస్తుల కోసం పని చేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెండ్ర ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాములోరి పెళ్ళికి తలంబ్రాలు సిద్ధం చేసిన మహిళలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త॰**



ఈనెల 6వ తేదీన శ్రీరామనవమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని జరుగనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవంకు గాను శనివారం నేలకొండపల్లి లోని శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా భక్తులు పెళ్ళి పనులను ప్రారంభించారు. జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ అంటూ శ్రీరామనామం జపం చేస్తూ ఆర్యవైశ్య మహిళా భక్తులు పసుపు కొట్టడం, తలంబ్రాల బియ్యం కలపడం వంటి తదితర పనులు చేపట్టారు. అనంతరం, మహిళా భక్తులు తయారు చేసి సిద్దంగా ఉంచిన తలంబ్రాలను శ్రీకోనేరు ఆంజేయస్వామి దేవాలయం అర్చకులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సామ్రాట్ అశోక్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త॰**



సామ్రాట్ అశోక్ చక్రవర్తి జయంతి వేడుకలను శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామ్రాట్ అశోక్ చక్రవర్తి చిత్రపటంకు బిఎస్ఐ జిల్లా కమిటి ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, సభ్యులు పగిడికత్తుల ఈదయ్య, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు పొట్టపింజర బాలస్వామి, పగిడికత్తుల వినయ్‌కుమార్, సాలయ్య, మాదాసు ఆనంద్, గుండెపోగు శ్రీకాంత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త॰**



భారతదేశం మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగజ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం బోదులబండ గ్రామం నందు కేవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహంకు పలువురు కేవిపిఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు పొట్టపింజర స్టాలిన్, మండల సిపిఎం నాయకులు చింతలపాటి భాస్కర్, కట్టెకోల వెంకన్న, రాజేష్, ఏసు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన వనమా

**కొత్తగూడెం, ఏప్రిల్ 5 - ప్రభాతవార్త:**

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు హైదరాబాద్‌లోని ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి జరిగిన సన్నాహక సమావేవంలో వనమా పాల్గొన్నారు. అనంతరం మాజీ సీఎంకు పుష్పగుచ్చాన్ని అందించి సత్కరించారు.






# శిక్షణ సద్వినియోగం చేసుకుని రాణించాలి..

## - మత్స్యకారులకు ముగిసిన శిక్షణ తరగతులు

**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) :**



మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ఖమ్మం జిల్లా, తెలంగాణ ఎస్టి (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి, యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం(3వ బ్యాచ్) 3వ రోజు విజయవంతంగా ముగిసింది. శనివారం కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (రిటైర్డ్), కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి సూర్యాపేట జిల్లా బి. లవ కుమార్ మాట్లాడుతూ..మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. అదేవిధంగా మీ చుట్టుపక్కలో ఉన్న మత్స్యకారులకు ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని వారితో పంచుకొని, వారికి కూడా చేపల పెంపకంలో సహకరించవలసిందిగా కోరారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ.... నెల రోజుల పాటు నేర్పించాల్సిన ఈ కార్యక్రమాన్ని పట్టుదల, కృషి, నిబద్ధతతో మా శాస్త్రవేత్తలు మూడు రోజుల్లోనే మత్స్యకారులకు సంపూర్ణంగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో రైతులకు తర్ఫీదు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా చేపల పెంపకంలో వాడే వివిధ రసాయన పదార్థాల లాభనష్టాల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు కావున మన మత్స్యకారులు అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచరీన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, వరలకేముండి, గజపతి జిల్లా ఒడిస్సా మాట్లాడుతూ.. జలాశయాలలో మత్స్య అభివృద్ధి : యాజమాన్య పద్ధతులు అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ పాటించి తమ జీవితాలలో వెలుగు నింపుకోవాలని కోరారు. అదేవిధంగా నేషనల్ ఫిషరీష్ డిజిటల్ ప్లాట్ ఫామ్ గురించి మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. శిగ నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..చేపల పెంపకంలో వచ్చే వివిధ రకాల వ్యాధుల గురించి, వాటి నివారణ మార్గాల గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య రైతులకు అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. చివరిగా మత్స్యకారులకు ప్రశంస పత్రాలతో పాటుగా చేపలు పట్టడానికి కావలసిన వలలు, ఇతర సామాగ్రిని అందించారు.



# నేడు భద్రాద్రికి సీఎం రేవంత్‌రెడ్డి



## -రామయ్య కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పణ
## -కల్యాణ మహోత్సవంలో పాల్గొననున్న సీఎం రేవంత్
## -సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట సీఎం భోజనం

భద్రాచలం, ప్రభాతవార్త :

సుదీర్ఘకాలం తరువాత శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవానికి హాజరు కావడానికి ముఖ్యమంత్రి పర్యటన ఖరారైంది. ఉదయం 8,45 గంటలకు హైద్రాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 10 గంటలకు ఐటీసీ పీఎస్‌పీడీ హెలీప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. 10.30 గంటల వరకు ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించి అనంతరం రోడ్డు మార్గాల 10.40 గంటలకు రామాలయం చేరుకుని స్వామి వారిని దర్శించుకుంటారు. అక్కడ నుంచి 11 గంటలకు రామయ్య కళ్యాణం నిర్వహించే మిథిలాస్టేడియంకు చేరుకుని ముత్యాలతలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి 12.30 గంటల వరకు కళ్యాణమహోత్సవ ఘట్టంలో పాల్గొంటారు.

### -సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట సీఎం భోజనం

రామయ్య కళ్యాణ మండపం నుంచి రోడ్డు మార్గం ద్వారా నేరుగా బూర్గంపహాడ్ మండలం సారపాక సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట 12.35 గంటలకు భోజన కార్యక్రమంకు హాజరవుతారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంక్షేమ పథకాల్లో రేషన్‌కార్డులో ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం పథకం ఒకటి. ఇట్టి పథకం ద్వారా ప్రతి లబ్ధిదారుడు తినడానికి ఉపయోగపడే సన్నబియ్యాన్ని ఒక కుటుంబసభ్యుడికే ఆరు కేజీల చొప్పున సరఫరా చేస్తుంది. ఇట్టి పథకాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన వ్యూహాలను అమలు చేస్తుంది. ఇందులో భాగంగానే స్వయాన ముఖ్యమంత్రే సారపాక గ్రామంలోని బూరం శంకర్‌రావు అనే ఒక గిరిజనుడి ఇంటిలో సన్నబియ్యం పథకం ద్వారా చౌకదుకాణం ద్వారా తీసుకువచ్చిన బియ్యంతో తయారు చేసిన భోజనాన్ని స్వయంగా స్వీకరించనున్నారు. దీని ద్వారా పథకంలోని లోటుపాట్లు అర్ధం చేసుకొని మరింత పటిష్టంగా అమలు చేయవచ్చునని అధికారులు భావిస్తున్నాయి. అయితే ఇప్పటికే ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో స్వయాన జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తమ ప్రియతమ ముఖ్యమంత్రి రాక కొరకు భారీ ఎత్తున కటౌట్లు, బ్యానర్‌లు ఏర్పాటు చేసి పండుగ వాతావరణాన్ని తలపించారు. 1.10 నిమిషాలకు భోజన కార్యక్రమం ముగించుకుని 1.10కు ఐటీసీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అనంతరం 2.15 నిమిషాలకు ఐటీసీలోని హెలిప్యాడ్ వద్ద నుంచి బయలు దేరి 3.30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

# భూ మాఫియా ఆటలు సాగవు

## -చట్టాన్ని గౌరవిస్తూనే రైతుల పక్షాన పోరాటం-రైతులను మోసం చేస్తే అనుభవించక తప్పదు
## - పుట్టకోట సభలో కూనంనేని పొన్నం, బాగం, చోటేబాబా

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

సాగు చేసుకునే రైతులకే భూమి దక్కాలని చారిత్రిక పోరాటం నిర్వహించిన ఖమ్మంజిల్లా గడ్డ మీద భూ మాఫియా ఆటలు సాగవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. విలువైన భూములు కాజేసేందుకు దొడ్డిదారి ప్రయత్నాలు చేస్తే తరతరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులు సహించబోరని ఆయన తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పుట్టకోటలో ల్యాండ్ మాఫియా సుఫారీ గ్యాంగులతో భూ ఆక్రమణలకు పాల్పడడాన్ని నిరసిస్తూ శనివారం భూ కబ్జా వ్యతిరేక సభను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ రైతాంగాన్ని భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా విలువైన భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే సిపిఐ సహించబోదన్నారు. తనతో కొంత మందితో కలిసి ఫోటో దిగి దానిని చూపి ప్రజలను వంచించాలని చూస్తున్నా మాఫియా పద్ధతి మార్చుకోకపోతే తగినవిధంగా సమాధానం చెప్పక తప్పదన్నారు. తెలంగాణ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ చేయించుకోరని ఒప్పంద పత్రాలు, గ్రామపెద్దల సమక్షంలో రాసుకుని అనుభవదారు కాలంలో పేరు చేర్చుకుంటారని సాంబశివరావు తెలిపారు. దీనిని సాకుగా చూపి కొందరు మాఫియాలా తయారై రాష్ట్ర వ్యాప్తంగా సమస్యాత్మక భూములపై కన్ను వేసి ఆక్రమించుకుంటున్నారని ఆ క్రమంలోనే పుట్టకోటకు ఓ గ్యాంగ్ మాఫియా వచ్చిందని భూ ఆక్రమణలకు పాల్పడుతుందని కూనంనేని తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూలో ఎస్కె జానిమియా కుటుంబానికి చెందాల్సిన భూమి చెందే వరకు సిపిఐ అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాముల పేరు మీద వేలాది ఎకరాలు ఉన్నాయని వాటిని ఎప్పుడో పేదలకు విక్రయించారని దశాబ్దాలు గడిచిన తర్వాత ఇప్పుడు పచ్చటి పల్లెల్లో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. రౌడీయిజంతో రైతులపై గెలిచిన దాఖలాలు చరిత్రలో ఎక్కడ లేవన్నారు. భూమి కోసం నిలబడ్డ రైతులకుమద్దతుగా నిలబడాల్సిన అవసరం, ఆవశ్యకత రైతులుగా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుట్టకోట భూ వివాదంలో ఉన్న ల్యాండ్ మాఫియా జిల్లాలో పలు చోట్ల భూ ఆక్రమణలకు పాల్పడిందని దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు.

....చట్టం వేరు న్యాయం వేరు : పొన్నం.....

భూ చట్టాల విషయంలో చట్టం వేరు, న్యాయం వేరని అనేక దశాబ్దాలుగా భూమిపై ఆధారపడి జీవిస్తున్న వారికి భూమి దక్కేలా న్యాయం ఉండాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. తెలంగాణలో పాసుపుస్తకం కోసం మాత్రమే ఇటీవల ప్రయత్నం చేస్తున్నారని ఎప్పుడు ఎవరు భూమి కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్ ఆలోచనే ఉండేది కాదన్నారు. 13 ఏళ్ల భూమి సాగు చేసుకుంటే సాగు చేసిన వారికే భూమి దక్కుతుందని చట్టంలో ఉందని కానీ మూడు తరాలుగా వెలుగుమట్ల లో భూమి సాగు చేసుకున్న రైతు భూములను అక్రమంగా లాక్కునే ప్రయత్నాలు అన్యాయమన్నారు. కబ్జాలకు వ్యతిరేకంగా సిపిఎం నిలబడుతుందని ఆయన అన్నారు...... కబ్జాలకు కాంగ్రెస్ వ్యతిరేకం ...చోటి బాబాకబ్జాలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని ఆ పార్టీ నాయకులు చోటేబాబా అన్నారు. బలవంతంగా భూములు లాక్కోవాలని ప్రయత్నిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ దాన్ని వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ చిన్నచిన్న భూ సమస్యలు సర్వే నంబర్లు తేడాలు ఉన్నాయని భూ ఆక్రమణలకు పాల్పడితే రైతులు సహించబోరన్నారు నిజాం కాలంలో భూ సర్వే జరిగిందని ఇప్పుడు సమగ్ర సర్వే చేస్తే భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. అనుభవదారులకు హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు ,ఎస్ జానీ మియా ,ఏపూరి లతా దేవి ,కొండపర్తి గోవిందరావు ,సిద్దినేని కర్ణ కుమార్, సింగ్ నరసింహారావు ,తాటి వెంకటేశ్వర్లు ,పగడాల మల్లేష్ ,పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఖమ్మం ప్రభాత వార్తా ప్రత్యేక ప్రతినిది

భారత మాజీ ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గిడ్డంగుల అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,నాయకులు కొత్త సీతారాములు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ,జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, గజ్జెల్లి వెంకన్న, షేక్ రషీద్,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వం రావు, మండడపు లక్షీ మ మనోహర్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి ప్రణాళికా బద్ధ కృషి అవసరం

-మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పోటీ ప్రపంచంలో ఎవరికి తక్కువ కాకుండా మనకు మనమే పోటీగా రాణించాలి

బిసీ స్టడీ సర్కిల్‌లో అభ్యర్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన కలెక్టర్



ఖమ్మం, విద్యా విభాగం ఏప్రిల్ 05, ప్రభాత వార్త :

పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం బైసాస్ రోడ్ లోని జలగం వెంగళరావు తెలంగాణ బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గ్రూప్ డి, న్యాయ విభాగం, జూనియర్ లెక్చరర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఐ.డీ.బి.సి. వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్దం అవుతున్న అభ్యర్ధులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్దం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన వాటర్ కూలర్స్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభ్యర్ధులతో సముహంగా కూర్చుని మాట్లాడుతూ.. మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, దాని సాధనకు నిజాయితీగా శ్రమ చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉందన్నారు. ఆలోచనతో పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి ప్రయత్నంలో గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మన బాధ్యతలో అనేక ఇబ్బందు లు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని తెలిపారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చేరుకోని ఉన్నత స్థితిని బిడ్డలు, తన సాధించాలనే కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని ఉద్బోదించారు.చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ద కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానన్నారు. మనకు ఉన్న సామ ర్థంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసం˘మన్నారు. మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.